


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 30-06-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 277 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఇంత నమ్మకద్రోహమా!?

- మోదీ ఇలా చేస్తారనుకోలేదు
- పిడికిలి బిగించి పోరాడుదాం.. అంతిమ విజయం మనదే
- భావితరాల భవిష్యత్తు కోసమే ధర్మపోరాట దీక్ష - సీఎం చంద్రబాబు



కాకినాడ: రాష్ట్ర ప్రజల కోసమే తాను ధర్మపోరాటం చేస్తున్నానని, భావితరాల భవిష్యత్తు కోసమేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలో జరుగుతున్న ధర్మపోరాట దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసిందని, తమకు అన్యాయం చేస్తే వదిలిపెట్టబోమని ఇక్కడి నుంచే కేంద్రాన్ని హెచ్చరిస్తున్నానని అన్నారు. ఏపికి అన్యాయం చేస్తే వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. కాకినాడలో ఏదైనా సంకల్పం చేస్తే

తరువాయి 2లో..

# పదో రోజుకు చేరిన 'ఉక్కు' దీక్ష

ఎంపీ సీఎం రమేశ్ ఆమరణ దీక్ష

బిటెక్ రవికి రిమ్స్‌లో కొనసాగుతున్న వైద్య చికిత్స

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరామర్శ



కడప: కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రాజ్యసభ ఎంపీ సీఎం రమేశ్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష శుక్రవారంతో పదో రోజుకు చేరుకుంది. కేంద్రం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు దీక్ష విరమించేది

తరువాయి 2లో..

## కొండ చరియలు విరిగిపడి
# అమర్‌నాధ్ యాత్రకు బ్రేక్!

వార్త 8వ పేజీలో..




# అభివృద్ధి ఒక వర్గానికే పరిమితమౌతోంది



- అభివృద్ధి కుంటుపడితే వేర్పాటువాద ఉద్యమాలొస్తాయి
- హెడ్ ఆఫీస్ 5 ఎకరాల్లో ఉంటే.. బ్రాంచికి 25 ఎకరాలెందుకు?
- ఫ్రాంక్లిన్ టెంపుల్టన్‌కు భూముల కేటాయింపులో పక్షపాత వైఖరి
- జనసేన పోరాట యాత్రలో పవన్‌కల్యాణ్

విశాఖపట్నం : అభివృద్ధి ఏ ఒక్క వర్గానికో, లేదా ఒక పార్టీ నేతలకో పరిమితమైతే వేర్పాటువాద ఉద్యమాలొస్తా యని జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కల్యాణ్ హెచ్చరించారు. జనసేన పోరాట యాత్రలో భాగంగా శుక్రవారం మధురవాడ ఐటి హబ్ సర్వే నంబర్ 336 కొండపై ప్రభుత్వం

తరువాయి 7లో..




## గద్వాల జిల్లాకు కేసీఆర్ వరాల జల్లు



గద్వాల: గట్టు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేసేందుకు గద్వాలకు వచ్చిన సీఎం కేసీఆర్ అక్కడి ప్రజలకు వరాల జల్లు కురిపించారు. స్థానిక నేతలు తమ జిల్లా అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన నడిగట్ట ప్రగతి సభలో ప్రసంగిస్తూ

తరువాయి 7లో..







## రూపాయి పతనంతో
# చిదంబరం విమర్శలు

దిల్లీ: వాణిజ్య యుద్ధ భయాలు, పెరుగుతున్న చమురు ధరలతో దేశీయ కరెన్సీ రూపాయి విలువ రికార్డు స్థాయిలో పతనమైన విషయం తెలిసిందే. ఈ విషయమై కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత పి. చిదంబరం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భాజపా అచ్ఛేదిన్ (మంచిరోజులు) కోసం ఇంకా ఎదురు చూస్తూనే ఉంటానంటూ ఎద్దేవా చేశారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.40కి సమానమయ్యేంత దాకా భాజపా

తరువాయి 2లో..

## ట్రిబుల్ ఐటిల్లో బిటెక్ ప్రవేశానికి
# ప్రొవిజనల్ లిస్టు విడుదల

నూజివీడు, ఆర్.కె. వేలీ క్యాంపస్‌లలో
జూలై 4, 5, 6, 7 తేదీల్లో కౌన్సెలింగ్




విశాఖపట్నం: రాష్ట్రంలోగల నాలుగు ట్రిబుల్ ఐటిల్లో బిటెక్ ప్రవేశానికి ఒరిజినల్ లిస్టును రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శుక్రవారం విశాఖపట్నంలో విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు, ఆర్.కె. వేలి (కడప) ట్రిబుల్ ఐటిల్లో ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్

తరువాయి 2లో..

# చదువులో ఉండే నిజమైన ఆనందాన్ని ఆస్వాదించండి

## గీతం విద్యార్థులతో బ్రహ్మకుమారి మాధురి






సాగర్‌నగర్ : తల్లితండ్రుల ఆకాంక్షలను, జీవితంలో సాధించాల్సిన లక్ష్యాలను ప్రతిరోజు మననం చేసుకుంటూ అనవసర విషయాలకు, ఆకర్షణలకు లోనుకాకుండా చదువులో ఉండే నిజమైన ఆనందాన్ని యువత ఆస్వాధించాలని ప్రజాపిత బ్రహ్మకుమారి విశ్వవిద్యా లయం సిస్టర్ మాధురి పిలుపునిచ్చారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నూతనంగా ప్రవేశం పొందిన ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి శుక్రవారం ఆమె ప్రసంగించారు. జీవతం అందమైన నందన వనం లాంటిదని నిర్లక్ష్యంగా వ్యవహరింస్తే ఆందోళన కరంగా మారుతుందని గ్రహించా లన్నారు. మొబైల్ ఫోన్‌ల వాడకం, ఫేస్‌బుక్, ఛాటింగ్‌లు, సినిమాలతో లభించే ఆనందం తాత్కాలికమనేది గుర్తించాలన్నారు. ఇంట ర్మీడియట్ వరుకు వెన్నంటి ఉండే తల్లితండ్రులు ఇంజనీరింగ్ నుంచి వెంట ఉండరని అయితే అలా లభించిన స్వేచ్ఛని దుర్వినియోగం చేసుకుంటే జీవితాంతం బాధ పడాల్సి ఉంటుందన్నారు. ఇంటర్మీడియట్‌లో 90 శాతానికి పైగా మార్కులు వచ్చిన విద్యార్థులు ఇంజనీరింగ్‌లో ఇబ్బందులు ఎదుర్కోవడానికి కారణం కేవలం నిర్లక్ష్య వైఖరేనని ఆమె పేర్కొన్నారు.ఇంనీరింగ్‌లో మొదిటి మూడు సంవత్సరాలు సరదాగా గడిపి నాల్గువ ఏడాదిలో వత్తిడి పెంచుకోవడం సరికాదని సూచించారు.విద్యార్థులు తల్లితండ్రులు గర్వపడేలా ప్రవర్తనను తీర్చిదిద్దుకోవాలని, జీవతాన్ని అర్థవంతంగా మలచుకోవాలని పిలుపునిచ్చారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ఈ సందర్భంగా సిస్టర్ మాధురిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

# జాతీయ గ్రామీణ హామీ పథకం పనులు త్వరితగతిన పూర్తిచేయండి

## జిల్లా కలెక్టర్ పర్యటన



విజయనగరం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం కన్వర్జెన్సీతో నిర్వహించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పూసపాటిరేగ మండలంలో విస్త్రతంగా పర్యటించి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పి.రేగ గ్రామంలో 6 లక్షల రూపాలతో చేపట్టిన స్వర్గ ద్వారం పనులను, 1.60 లక్షలతో నిర్మించనున్నచెత్త నుండి సంపదతయారి కేంద్రాన్ని పరిశీలించి మిగిలిన పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. కొప్పెర్ల గ్రామంలో సి.సి.రోడ్‌ను ఎన్టీఆర్ గ్రామీణ హౌసింగ్, పశువైద్యశాఖ, కొప్పెర్ల మెయిన్ కెనాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ జలసిరి జిల్లాకు వరం లాంటిదని దానిని వినియోగించుకొని పెద్దఎత్తున బోర్లు వేయాలని సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం అను సంధానంతో చేపట్టే పనులు అన్ని వేతవంగంగా పూర్తిచేయాలని ఆయన అన్నారు. ప్రతీ గ్రామంలో అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు ఉపాధి హామీ పథకం అను సంధానంతో అవసరమైన పనెలన్నింటిని చేపట్టాలని సూచించారు. పి.రేగ ఎం.డి.ఓ కార్యాలయంలో, తహశీల్దారు కార్యాలయంలో, వ్యవసాయశాఖ, మండల మహిళా సమాఖ్య, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం, గృహ నిర్యాణ శాఖ కార్యాలయాలను పరిశీ లించారు. విధిగా మరుగుదొడ్లు నిర్మించాలని కార్యాలయాలు ఆవరణల్లో పచ్చదనం పరిశుభ్రతతో ఉండాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయానికి 10 లక్షల రూపాలతో నిర్మాణం చేపట్టిన ప్రహారీ గోడ పనులను పరిశీలించారు. ఎం.డి.ఓ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. గోడపనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి. రాజగోపాల్, తహసిల్ధారు సూర్యలక్ష్మి, ఎంపిడిఓ నారాయణ, ఎంపిపి మహంతి చిన్నంనాయుడు, జెడ్పిటిసి ఆరికి ప్రసాద్ ఇతర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# నేటి వరకు ఇంటర్మీడియేట్‌ల్లో ప్రవేశాలు

రోలుగుంట : ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి ఈ నెలాఖరులోగా ఆమె మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు 195 మంది విద్యార్థులు చేరారని ఆమె తెలిపారు. ఇక్కడ బైపిసి మినహా మిగతా గ్రూపుల్లో మాత్రమే ఖాళీలున్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుజాత కోరారు.

# కాలుష్య రహిత రాష్ట్రానికి పచ్చదనం-పరిశుభ్రత హేతువు

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్

విజయనగరం: కాలుష్య రహిత రాష్ట్రానికి ఆరోగ్య బధ్రతకు పచ్చదనం-పరిశుభ్రత ఎంతో దోహదపడతాయని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం పచ్చదనం-పరిశుభ్రతపై జరిగిన వీడియో క్వారెన్సులో అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. జూలై 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు దీనికోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని అధికారులు పత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్య కార్యక్రమం పారదర్శకతతో అమలు జరపాలని, రక్షిత మంచినీరు అందించడానికి క్లోరినేషన్‌కు చర్యలు చేపట్టాలనితెలిపారు. రాష్టంలో మలేరియా, డెంట్యూ వంలి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నివారించుటకు దోమతెరలు అందజేత, స్ప్రేయింగ్‌కు ప్రత్యే చర్యలు తీసుకోవాలని కోరారు. పచ్చదనానికి అన్ని పాళశాలల్లో, కార్యాలయాల్లో, రహదారుల్లో ఇరువైపులా చెట్లు నాటించాలని తెలిపారు. జిల్లా వారి జరిపిన సమీక్షలో విజయనగరం జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ మాల్లాడుతూ జిల్లాలో పచ్చదనం-పరిశుభ్రతకు ఎన్నో చర్యలు చేపట్టామని, పట్టణాల మురుగ నీటి కాలువలను శుభ్రపరచామని, జూన్ 18 నుండి గ్రామాల్లో పారశుధ్యంపై ప్రత్యే చర్యలు తీసుకున్నామని, జిల్లాలో 9 డెంట్యూ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. గత ఏడాది మలేరియా కేసులు 1379 నమోదు కాగా ఈ ఏడాది 172 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. జిల్లాలో దోమతెరల అందజేత ప్ప్రెయింగ్‌కు ముమ్మర చర్యలు చేపట్టామని, ప్లాంటేషన్‌కు చర్యలు విద్యార్థుల, ప్రజల సహకారంతో తీసుకున్నామని తెలిపారు. ఈ కాన్ఫరెన్సులో జె.సి. జె.సీతారారామారవు, వైద్యశాఖ, మున్సిపల్‌శాఖ,విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# జూలై 1న శ్రీగురు శిక్షణాలయం ప్రారంభం



విజయనగరం:కళలకు నిలయంగా కాంతుల వలయంగా నిలిచిన విజయనగరంలో జూలై 1వ తేదీన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జక్కు రామకృష్ణ నిర్వహణలో పి ఎస్ ఆర్ కాలనీలో శ్రీగురు శిక్షణా నిలయం ప్రారంభించబడుతోందని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్య క్షులు సముద్రాల గురుప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు, సంస్క ృత భాషలలో శిక్షణ, థియేటర్ ఆఫ్ ఆర్ట్స్ విభాగంలో ఏక్టింగ్, డైరక్షన్, యాంకరింగ్, స్క్రిప్ట్ రైటింగ్, జర్నలిజం విభాగంలో న్యూస్ రైటర్, న్యూస్ రీడర్‌లనుతయారు చేసేందుకు, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాలయాన్ని ప్రారంభించడమే గాకుండా ప్రతీ రోజూ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందరికీ అందుబాటులో ఉంటారని అన్నారు. సమావేశంలో తొలుత ఆహ్వానప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహారాజా సంస్క ృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ స్వప్నహైందవి, ప్రముఖ సాహితీవేత్త, నటుడు, గాయకుడు కాగుపాటి నారాయణ మూర్తి, భోగరాజు బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలక్ష్మికి పంచామృతాభిషేకాలు



విజయనగరం : ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో విద్యాలక్ష్మికి పంచామృతాభిషేకాలు జరిగాయి. శుక్రవారం ఉదయం అర్చకులు చామర్తి రమేష్‌ల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ విద్యాలక్ష్మికి స్నపనము, పంచా మృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. ఈ పూజ లలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంప తులు, ప్రకాష్, సతీష్,నీరజ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఇంత నమ్మక ద్రోహమా!?

సాధించి తీరుతామని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి వెంకన్న సాక్షిగా ఎన్నికల సమయంలో... ఏపీకి మోదీ ఇచ్చిన హామీలపై సభలో వీడియో ప్రదర్శన చేశారు.

రాష్ట్రానికి అన్యాయం చేసినవారికి ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని చంద్రబాబు అన్నారు. హామీల అమలు సాధనకు పోరాటమే శరణ్యమని సీఎం అభిప్రాయపడ్డారు. పిడికిలి బిగించి పోరాడుతామని... అంతిమ విజయం మనదేనని చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ. 1500 కోట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన డబ్బుతో హైకోర్టు భవనం కూడా కట్టలేమని సీఎం అన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కని... ఏపీకి ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వరని చంద్రబాబు ప్రశ్నించారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి సంకల్పం నదుల అనుసంధానమని, పట్టిసీమ ద్వారా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేశామని చంద్రబాబు చెప్పారు. కేంద్రం మాటలే చెబుతోందని.. చేతల్లో చూపడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఏపీ రాష్ట్రానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతోనే బీజేపీతో పొత్తు పెట్టుకున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్రం ఇంత దారుణంగా మోసం చేస్తారని కలలో కూడా ఊహించలేదని ఆయన అన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కేంద్రానికి వంతపాడుతున్నారని చంద్రబాబు విమర్శించారు.

హేతుబద్ధత లేని విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా కాకినాడలో చంద్రబాబు చేపట్టిన ధర్మపోరాట సభ ప్రారంభమైంది. కొద్ది సేపటి క్రితమే జేఎన్టీయూ మైదానం వద్ద ఏర్పాటుచేసిన సభావేదిక పైకి చేరుకున్న చంద్రబాబు నాయుడుకు పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రానికి భాజపా నమ్మక ద్రోహం, వైకాపా, భాజాపా కలిసి కుట్ర రాజకీయాలు చేస్తున్నాయంటూ గత కొంత కాలంగా గళం విప్పుతోన్న సీఎం చంద్రబాబు మరోసారి కాకినాడ వేదికగా ప్రజలకు వివరించి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టనున్నారు.

ధర్మపోరాట సభకు భారీ ఏర్పాట్లు చేశారు. సుమారు లక్షమందికి పైగా జనం తరలివచ్చారు. వారు వీక్షించేందుకు వీలుగా భారీ తెరలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ట్రిబుల్ ఐటిల్లో బిటెక్ ప్రవేశానికి ప్రొవిజనల్ లిస్టు విడుదల

బిటెక్ కోర్సుల్లో ప్రవేశానికై నాలుగు వేల మంది విద్యార్థులను మెరిట్ ప్రాతిపదికపై పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎంపికైన విద్యార్థులకు జూలై 4 5 6 7 తేదీల్లో కౌన్సెలింగ్‌లు జరుగుతాయన్నారు.

10వ తరగతి విద్యార్హతతో కేటాయించే ఈ ఆరు సంవత్సరాల బిటెక్ కోర్సులకు విద్యార్థుల నుండి అత్యధిక పోటీ ఉందన్నారు. ఈ కోర్సులలో ప్రవేశానికి మొత్త 50,850 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య వి. రామచంద్రరాజు, కన్వీనర్ గోపాలరాజు, ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి. నాగేశ్వర రావు, రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదో రోజుకు చేరిన 'ఉక్కు' దీక్ష

లేదని రమేశ్ చెబుతుండటంతో అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. మరోవైపు శుక్రవారం ఉదయం రిమ్స్ వైద్యులు సీఎం రమేశ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన ఆరోగ్యం అంతకంతకూ క్షీణిస్తోందని.. తక్షణ వైద్యసాయం అవసరమని సూచించారు. సీఎం రమేశ్ దీక్షకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చిన సంఘీభావం ప్రకటిస్తున్నారు. సినీ నిర్మాత బండ్ల గణేశ్ సీఎం రమేశ్‌ను పరామర్శించి మద్దతు ప్రకటించారు. మరోవైపు ఎమ్మెల్సీ బీటెక్ రవికి రిమ్స్‌లో వైద్య చికిత్స అందిస్తున్నారు.

## రూపాయి పతనంతో చిదంబరం విమర్శలు

అచ్ఛేదిన్ కోసం ఎదురుచూస్తూనే ఉంటా అని చిదంబరం ట్వీట్ చేశారు. 2014 లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో అచ్ఛేదిన్ అనే నినాదాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్కువగా ఉపయోగించారు. ఇప్పుడు అదే నినాదంతో చిదంబరం విమర్శలు గుప్పించారు. ట్రేడింగ్‌లో రూపాయి విలువ భారీగా పతనమైంది. గురువారం ఉదయం రూ. 68.89 వద్ద ట్రేడింగ్‌ను ఆరంభించిన రూపాయి.. ఆ తర్వాత రూ. 69.09 స్థాయికి దిగివచ్చింది. ఇది జీవన కాల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. అనంతరం కాస్త పుంజుకున్నప్పటికీ చివరకు 18 పైసలు నష్టంతో 68.79 వద్ద ముగిసింది.

## గద్వాల జిల్లాకు కేసీఆర్ వరాల జల్లు

అక్కడి సమస్యలను ప్రస్తావిస్తూనే వరాలు కురిపించారు. గద్వాల ఆస్పత్రిని 300 పడకల ఆస్పత్రిగా మారుస్తూ నిర్ణయం తీసుకుంటున్నట్టు చెప్పారు. ఇందుకు తక్షణమే ఆదేశాలు జారీచేయనున్నట్టు వెల్లడించారు. గద్వాల అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.100 కోట్లు ప్రత్యేకంగా మంజూరుచేస్తూ రేపు ఆదేశాలు జారీచేస్తామన్నారు. గద్వాల కొత్త జిల్లాలో ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. అలాగే, ఈ రోజు సీఎం ప్రారంభించిన గట్టు ఎత్తిపోతల పథకానికి అక్కడి ప్రజల కోరిక ప్రకారం చరిత్రకారుడు నల్లా శోమనాద్రి గట్టు ఎత్తిపోతలప థకం అనే పేరును అధికారికంగా పెడతామని స్పష్టంచేశారు. గట్టులో ఓ రెసిడెన్షియల్ పాఠశాల కావాలని నేతలు కోరగా అందుకు సీఎం సుముఖత వ్యక్తంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం , గిరిజనులు, దళితులు, బీసీలకు 560 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసుకున్నామని, అవన్నీ అద్భుతమైన ఫలితాలు ఇస్తున్నట్టు కేసీఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై 1.20లక్షల చొప్పున ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు.

### మరో 119 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు

రాష్ట్రంలో బీసీల సంఖ్య అధికంగా ఉండటంతో ఇంకా అలాంటి పాఠశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తన కోరిక ప్రకారం 584 మండలాలకు గాను కచ్చితంగా ప్రతి మండలానికి బీసీ గురుకుల పాఠశాల రావాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో మళ్లీ 119 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వాటిని ప్రారంభిస్తామన్నారు. హైదరాబాద్‌కు వెళ్లాక కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి వాటికి ఆమోద ముద్ర వేస్తామని అన్నారు. గట్టుకు కూడా కచ్చితంగా ఓ పాఠశాల మంజూరవుతుందని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా ఏర్పడిన కేటీ దొడ్డి మండల కేంద్రంలో గిరిజనులు ఎక్కువ మంది ఉండటంతో అక్కడ ప్రత్యేకంగా గిరిజన గురుకులపాఠశాల మంజూరు చేస్తున్నట్టు చెప్పారు.

### రూ.8 కోట్లు కాదు.. 10 కోట్లయినా సరే చేస్తాం

గుర్రంగడ్డ వంతెన గురించి రాస్తే రామాయణమంత.. చెబితే భారతమంత అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఎప్పటినుంచో ఆ వంతెన నిర్మాణం పెండింగ్‌లో ఉందని చెప్పారు. ఈ రోజు తాను ఆ ప్రాంతాన్ని హెలీకాప్టర్ ద్వారా చూసినట్టు చెప్పారు. ఆ వంతెన నిర్మాణం కోసం రూ.8 కోట్లు అవసరమవుతాయని అధికారులు చెప్పారని, రూ.8 కోట్లు కాదు.. 10 కోట్లు అయినా సరే రేపు సాయంత్రం లోపే వంతెన నిర్మాణానికి జీవో విడుదల చేస్తామని ప్రకటించారు.

ఈ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి నాలుగైదు నెలల్లోనే పూర్తి చేస్తామని స్పష్టంచేశారు. గద్వాల బస్టాండ్ ఆధునికీకరణకు రూ.2 కోట్లు తన నిధుల నుంచి మంజూరు చేస్తానన్నారు. అలాగే, జూరాల డ్యాం వద్ద బృందావనం ఏర్పాటు చేయాలని అక్కడి నేతలు కోరగా.. స్పందించిన సీఎం కేసీఆర్.. సీఎం నిధుల నుంచి రూ.15 కోట్లు కేటాయించి అద్భుతమైన పార్కును నిర్మించి దాన్నో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. ఆయన ప్రకటనతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ చప్పట్లతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు.

# ఎలక్ట్రోల్ లక్ష్యాల సాధనలో జిల్లా భేష్

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా ప్రశంస



విజయనగరం: ఎలక్ట్రోల్ లక్ష్యాల సాధనలో జిల్లాలోని ఎన్నికల అధికారుల కృషి ప్రశంసనీయమని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా అన్నారు. శుక్రవారం ఎలక్ట్రోల్ లక్ష్యాల సాధనలో జిల్లాల సన్నదత్తపై జిల్లా కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాటాడుతూ జూన్ 30వ తేదీనాటికి గృహాల వారీగా భౌతిక తనిఖీలు జరపమన్నామని మరణించిన వారి, వలప వెళ్ళిన వారి పేర్లు ఓటర్ల జాబితాలో తొలగించమని, 18 ఏళ్ళ వయోజనులను ఓటర్లుగా నమోదు చేసుకోమని ఆదేశించామన్నారు. గ్రామాల్లో, పట్టణ, ఏజన్సీ ప్రాంతాల్లో 2.కి.మీ దూరంలోపుగానే పోలింగ్ కేంద్రాలు ఉండాలని, తాత్కాలిక పోలింగ్ కేంద్రాలు ఉండరాదని ఆదేశించారు. 1100 మంది ఓటర్లు దాటిన గ్రామీణ ప్రాంతాల పోలింగు స్టేషన్లును, 1300 మంది ఓటర్లు దాటిన పట్టణప్రాంగ పోలింగ్ స్టేషన్లను లెక్కించి హేతుబద్ధీకరించాలన్నారు. ఈ కార్యక్రమాలు చేయడానికి జిల్లాలకు ఇప్పటికే 25 లక్షల రూపాలయు వంతున విడుదల చేశామని, జూలై మొదటి వారంలో మరో 25 లక్షలు జిల్లా వారీగా విఉదల చేస్తామని తెలిపారు. విజయనగరం జిల్లా సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో హేతుబద్ధీకరణ చేయవలసిన పోలింగ్ స్టేషన్లు గ్రామీణ ప్రాంతాల్లో 117, పట్టణ ప్రాంతాల్లో 9 ఉన్నాయన్నారు. జిల్లాలో జూన్ 28వ తేదీ నాటికి ఓటర్ల సర్వే 99 శాతం పూర్తి అయినదని. వివిపిఎటిఎమ్‌లు నిల్వ ఉంచుటకు నెల్లిమర్లలో గోదాములు నిర్మాణానికి పనులు ప్రారంభించామని తెలిపారు. నిర్మాణం పూర్తి అయ్యేలోపు ఓటింగు సామగ్రి ఉండడానికి డ్వామా పథక సంచాలకులు కార్యాలయం తాత్కాలికంగా ఉపయోగిస్తామన్నారు. 10140 కొత్త ఓటర్లు నమోదులో ఇప్పటికి 5909 క్లైయిములను ఆమోదించడమైనదని తెలిపారు. 1915 క్లైయిములు తిరస్కరించడమైనదని మిగిలినవి పరిశీలనలో ఉన్నాయని తెలపగా జిల్లాలోని ఎలక్ట్రోరల్ సన్నద్ధతకు ముఖ్య ఎన్నికల అధికారి ప్రశంసించి మిగిలిన ఒక శాతం సర్వే జూన్ 30వ తేదీలోగా పూర్తిచేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి , డి.ఆర్.ఓ వెంకటరావు. విజయనగరం, పార్వతీపురం ఆర్‌డిఓలు మురళీ, సుదర్శనదొర, తహసిల్ధారులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు ఆంధ్రుల హక్కు

## కడప జిల్లా బంద్‌కి సంఘీభావంగా రాస్తారోకో

విజయనగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇచ్చిన అనేక హామీలలో ఒకటైన కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని ఇచ్చిన హామీని నాలుగేళ్ళుగా నిపుణుల కమిటీలు అని కాలయాపన చేసి ఇప్పుడు ఫీజుబులిటీ లేదు, కడపకి ఉక్కు పరిశ్రమనిర్మాణం చేయలేమని కేంద్రం ప్రకటించి కడప జిల్లా ప్రజలకే కాకుండా ఐదు కోట్ల ఆంధ్రుల మనోభావాలను దెబ్బతీసి వారి ఆశల్లో నీళ్లు చల్లారని రాజకీయ ప్రత్యామ్నాయ వేదిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప ఉక్కుకి మొండి చేయి చూపించిన కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా శుక్రవారం కడప జిల్లా బంద్‌కి పిలుపునిచ్చిన నేపథ్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో చేసి సంఘీభావం తెలియజేశారు. అనంతరం సిపిఎం, సిపిఐ, జనసేన, ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు ఎం.కృష్ణమూర్తి, బుగత అశోక్, త్యాడ రామకృష్ణ, కె.దయానంద్‌లు మాట్లాడుతూ మన రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేస్తుందని నాలుగేళ్లు మేము చెబుతున్నా చంద్రబాబు పెడచెవిని పెట్టి నేడు రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడం కోసం దొంగదీక్షలునాటకాలు కొనసాగిస్తున్నారని ఒంటరి ఉద్యమాలు చేస్తే ప్రజలు ప్రజలునమ్మే ప్రసక్తి లేదని అందరితో కలిసి ఉద్యమాలు చేయాలని, కైదు కేజీల బరువులు తగ్గించుకునేందుకు చేస్తున్న దీక్షలే తప్ప మీ పోరాటంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ రాకపోతే విశాఖ ఉక్కు పరిశ్రమ ఉద్యమం లాంటిది మళ్లీ పునరావృతం అవుతుందని వారు హెచ్చరించారు.

# విజయభాను

## సంపాదకీయం

### సౌదీ మహిళలకిది శుభవార్త

సౌదీ అరేబియాలో మహిళలకు వాహనాలను నడపడంపై నిషేధాన్ని ఎత్తివేయడం ప్రపంచ వ్యాప్తంగా సంచలన వార్త అయింది. కొంతకాలంగా సౌదీ యువరాజు మహహ్మద్ బిన్ సల్మాన్ అభ్యుదయవాది అయినట్టు, దేశంలో సంస్కరణలు ప్రవేశపెడుతున్నట్టు కొంతకాలంగా ప్రచా రం సాగుతున్నది. ప్రత్యేకించి యూరప్ దేశాల్లో ఈ ప్రచారం ఎక్కువగా ఉన్నది. తాజాగా మహిళలు వాహనం నడుపుడుపై కొన్ని దశాబ్దాలుగా ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడం కూడా ఈ సంస్కరణల్లో భాగంగా ప్రచారం చేస్తున్నారు. కానీ అక్కడ మహిళల పరిస్థితిలో మార్పు లేదు. వాహనాలు నడుపుడుపై నిషేధాన్ని ఎత్తివేయడం ఒక హర్షించదగిన చర్యే అయినప్పటికీ, అక్కడి పరిస్థితితో పోలిస్తే ఇదొక గొప్ప మార్పు కూడా కాదు. ప్రపంచం మొత్తమ్మీద ఇప్పటి వరకు ఒక్క సౌదీ అరేబియాలోనే మహిళల డ్రైవింగ్‌పై నిషేధం ఉండేది. మహిళలు వాహనాలు నడిపే హక్కు కోసం కొన్నేండ్లుగా ఉద్యమాలు చేసి తీవ్ర అణిచివేతను ఎదుర్కోవలసి వచ్చింది. డ్రైవింగ్‌పై నిషేధాన్ని ఎత్తివేసినప్పటికీ, ఇంకా ఈ హక్కు కోసం ఉద్యమించిన మహిళలు జైళ్ళలో మగ్గుతున్నారు. 1990లో డజన్ల కొద్దీ మహిళలు సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో నిషేధాన్ని ధిక్కరిస్తూ వాహనాలు నడిపి అరెస్టయ్యారు. 2008లో కూడా వాహనాలు నడుపుతూ ఆ దృశ్యాల ను చిత్రీకరించి ప్రసారం చేశారు. 2011 నుంచి మూడేండ్లపాటు మళ్ళా ఉధృత ఉద్యమం సాగింది. గత నెలలో కూడా ఉద్యమించిన మహిళలను జైళ్ళలో పెట్టారు. ప్రభుత్వం వీరిపై విద్రో హ కేసులు పెట్టి వేధిస్తున్నది. ఎట్టకేలకు డ్రైవింగ్‌పై నిషేధం ఎత్తివేసినా, ఇంకా మహిళలకు మగవారితో సమానంగా హక్కుల్లేవు. దేశంలో అణిచివేత విధానాలు మారలేదు.

ఇప్పటికీ సౌదీ అరేబియాలో చట్ట ప్రకారం మహిళలు మగవారి సంరక్షణలో ఉండవలసిం దే. మగవారి అనుమతి లేకుండా ప్రయాణించకూడదు. విడాకులు తీసుకునే అవకాశం లేదు. జైలునుంచి విడుదలైన ఖైదీని కూడా తీసుకుపోవడానికి మగవారు లేకుంటే బయటి కి పోనీయరు. మహిళలకు సమాన హక్కులను రాజ్యాంగపరంగా గుర్తించిన దేశాల్లోనే సామాజికంగా ఇంకా సమానత్వం సిద్ధించలేదు. మహిళలకు హక్కుల కోసం పోరాడవలసి వస్తున్నది. ఇక మహిళలు మగవారి పెత్తనం కింద ఉండాలని చట్టమే చెబుతుంటే, సౌదీ అరేబియాలో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ప్రభుత్వం సామాజిక ఆర్థి క మార్పునకు దోహదపడకుండా, ఛాందసభావజాలాన్ని పెంపు చేస్తున్నది. దీంతో సామాజిక అణిచివేత మహిళలపై తీవ్రంగా ఉన్నది. మహిళలకు హక్కులు ఇస్తే సమాజం భ్రష్టుపట్టి పోతుందని, పాపం పెరుగుతుందని ఛాందసవర్గం వాదిస్తున్నది. డ్రైవింగ్ చక్రం వెనుక కూర్చుంటే, మహిళల గర్భాశయం దెబ్బతిని, సంతాన హీనత ఏర్పడుతుందని వింతవాదనలు ముందుకుతెచ్చింది. సౌదీ అరేబియాలో మహిళలకే కాదు, పౌరులెవరికి ప్రజాస్వామిక హక్కులు లేవు. ప్రపంచంలోనే అత్యంత నిరంకుశ రాచరికాలలో సౌదీ అరేబియా ఒకటి. ఇంత అణిచివే త సాగుతున్నా సౌదీ అరేబియాలో సంస్కరణలు సాగుతున్నట్టు, అక్కడి యువరాజు అభ్యుదయవాది అయినట్టు ప్రచారం కావడం గమనార్హం. అనేక దేశాలలో మానవ హక్కులకు భంగం కలుగుతున్నదంటూ దాడులకు కూడా దిగే అమెరికా సౌదీ అరేబియా విషయంలో మౌనం వహిస్తున్నది. అమెరికా, యూరప్ దేశాల చేతిలో కీలుబొమ్మ కావడం వల్లనే యువరాజు సల్మాన్ ఏది చేసినా చెల్లుతున్నది. అరబ్ ప్రాంతంలోని సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తదితర దేశాలలో పాశ్చా త్య దేశాలు నిరంకుశ ప్రభుత్వాలను ఏర్పాటు చేసి కాపాడుతున్నాయి.

ఇరాక్ వంటి దేశాల్లో మహిళల పరిస్థితి, పౌర హక్కులు మెరుగ్గా ఉన్నా అక్కడి ప్రభుత్వాలను అప్రతిష్ఠపాలు చేసిన అమెరికా, సౌదీ అరేబియా తదితర నిరంకుశ రాజ్యాల పట్ల మాత్రం మెతక వైఖరిని అవలంబిస్తున్నది. సౌదీ రాజు వృద్ధుడు కావడంతో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ అధికారం చేజిక్కించుకొని చక్రం తిప్పుతున్నాడు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు, సల్మాన్‌కు భావ సారూప్యం ఉన్నది. సల్మాన్ బలపడిన నాటి నుంచి దేశంలో తీవ్ర అణచివేతను సాగిస్తున్నాడు. రాచకుటుంబాలకు చెందిన రాకుమారులను నిర్బంధించాడు. ఇతర దేశాల్లో ఉన్న తన వ్యతిరేకులను కిడ్నాప్ చేసి దేశానికి తెచ్చి బంధించాడు. అవినీతి ప్రక్షాళన పేర తనకు గిట్టని వారందరిపై విచారణ జరిపి శిక్షలు విధిస్తున్నాడు. యువరాజు సల్మాన్ విదేశాంగ విధానం కూడా ట్రంప్ సూచనల మేరకు దుందుడుకుగా సాగుతున్నది. ఖతర్ దేశంపై ఆంక్షలు విధించాడు.

## సబ్బవరంలో డెంగీతో విద్యార్థి మృతి



సబ్బవరం: సబ్బవరంలో డెంగీ లక్షణాలు వ్యాధితో 12ఏళ్ల విద్యార్థిని మరణించిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని ఇరువాడ పంచాయితీలోని పెట్రోల్‌బంక్ దరి కుమ్మరి వీధికి చెందిన గంగవరపు ఇంద్రజ (12) గత కొద్ది రోజులుగా డెంగీ లక్షణాలతో కూడిన విషజ్వరంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మరణించింది. గత సోమవారం నుండి తీవ్ర జ్వరంతో బాధపడుతున్న ఇంద్రజను తల్లిదండ్రులు దగ్గరలోని వున్న ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్ళి చేర్పించారు. వైద్య చికిత్స పొందుతుండగా డెంగీ లక్షణాలు వున్నాయని నిర్ధారణ అవ్వడంతో ఆసుపత్రిలోనే చికిత్స కోసం వుంచారు.

ఆమె చికిత్స పొందుతూ మరణించింది. గంగవరపు ఇంద్రజ సబ్బవరం ప్రభుత్వ పాఠశాలలో 8వతరగతి చదువుతుంది. విషయం తెలిసిన వెంటనే పాఠశాల సిబ్బందితో పాటు తోటి విద్యార్థులుందరూ ఇంద్రజ మృతదేహాన్ని సందర్శించారు. తల్లిదండ్రులు అందివచ్చిన కూతురు మరణించడంతో కుటుంబసభ్యులు, బంధువులు బాధపడ్డారు. ఆ కుమ్మరి వీధి అంతా విషాయచాయలతో నిండిపోయింది. ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దారుణమని పాఠశాల సిబ్బంది అన్నారు.

## వైసీపీలో 30మంది చేరిక



సబ్బవరం : టీడీపీ నుంచి వైసీపీలోకి 30మంది కార్యకర్తలు చేరారు. మండల కేంద్రంలో వైసీపీ కార్యాలయంలో శుక్రవారం వైసీపీ పెందుర్తి సమన్వయకర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్ విలేకర్ల సమావేశంలో మండలంలోని బంగారమ్మపాలెం గ్రామ పంచాయితీ శివారు సిరసపల్లి నుండి 30మంది టీడీపీ కార్యకర్తలు వైసీపీలోకి చేరారని తెలిపారు. ఇంకా టీడీపీ వారు వైసీపీలో చేరుతారని ఆయన అన్నారు. వారిని సాదరంగా మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. వారికి వైసీపీ కండువా కప్పారు.

ఈ కార్యక్రమంలో కొటాన రాము, వనం అచ్చం నాయుడు, తుంపాల అప్పారావు, కొటాన కోటయ్య, కొటాన వెంకటరమణ, వై.అప్పలరాజు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలి : ఎంపిపి క్రిష్ణవేణి

భీమునిపట్నం : మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేయాలని భీమిలి ఎంపిపి యరబాల కృష్ణవేణి అన్నారు. భీమిలి, మండలం కీటిన్ పేట లో జరిగిన సాగర వికాస పరస్పర సహాయ సహకార పొదుపు సంఘ 16 వ వార్షికోత్సవం కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి.పి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. అనంతరం నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అంతే కాకుండా వృద్ధులకు 500చొప్పున ఫించన్లు అందజేయడం చాలా గొప్ప విషయమని సంస్థను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి శ్రీనివాస్ కుమార్, డైరెక్టర్లు రమణమ్మ,సత్యవతి, వరహాలు,రత్నం తదితరులు పాల్గొన్నారు.

## జూలై 1న పూర్వ విద్యార్థుల కలయిక

భీమునిపట్నం : రేపు అనగా జూలై 1 ఆదివారం నాడు స్థానిక సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్ లో చదువుకున్న పూర్వవిద్యార్థుల కలియిక జరుగునని ఆహ్వాన కమిటీ ప్రతినిధులు అల్లం రామకృష్ణ, ఎస్. జోగారావు లు తెలిపారు. 1978-1980 6 ,7 తరగతులు సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ హైస్కూల్ లో చదివిన విద్యార్థులు తప్పక హాజరుకావాలని వారు కోరారు.

## భీంపోలు పంచాయతీ రెవెన్యూ సదస్సు



అనంతగిరి : మండలంలోని భీంపోలు పంచాయతీ రచ్చబండ వద్ద శుక్రవారం అనంతగిరి తహసీల్దార్ లింగయ్య అద్యక్షతన రెవిన్యూ సదస్సు జరినది ఈసదస్సులో తహసీల్దార్ లింగయ్య మాట్లాడుతూ ఈరోజు ఈకార్యక్రమము పెట్టడం ముఖ్య ఉద్దేశ్యం ఇదివరకు జిరా యితీ భూములు తెలియక 22/ఖ లో చేర్చబడిన యెడల అడువంటి రైతులు ఈ కార్యక్రమములో వ్రాతమూలముగా తెలియపరిచిన మేము ప్రభుత్వానికి పంపించి రైతులకు న్యాయం జరిగేటట్లు చేస్తామని రైతులు ఎవరూ నష్టపడకూడదనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈకార్యక్రమము చేపట్టిందని తహశీల్దార్ తెలిపారు తదనంతరం స్మార్ట్ పల్స్ సర్వే గురించి ఓటర్లు చేర్చుటగురించి ప్రభుత్వం ఇచ్చిన మరుగుదొడ్లు అందరూ విధిగా వాడాలని ప్రజలను కోరారు మరుగుదొడ్లు వాడడంవలన టైఫాయిడ్ డయేరియా జబ్బులు రాకుండా నివారించ వచ్చునని తెలిపారు ప్రజలకు రెవిన్యూ డిపార్ట్ మెంటుతో ఏపనిఉన్నా మీరు నన్ను ఎల్లప్పుడూ ఆఫీసుకు వచ్చి కలవ.వచ్చు నని ప్రజలకు తెలిపారు.

## సమయం (కవి సమయం)

### 'ధరిత్రి తల్లి భారతి

ధరిత్రి తల్లి భారతిన - పూసిన పువ్వులు స్త్రీజాతి
కానుపునిచ్చి - తర తరాలకు ప్రేమను పెంచి
భారతి పుడమికి హారతులిచ్చి
హైందవ ధర్మం అన్ని మూలలు
ఇటువంటి భారతదేశం
నిలుపుకో సౌభాగ్యం
పుణ్య ఫలం.
కలిమికి కామాక్షి భారతదేశం
పెట్టిన చేతులు పుణ్యం దేశం
ఎన్నెన్నో యుగాలు చరిత భారతదేశం
తెలుపుచున్నవి గ్రంధస్తం
భద్రపరచు చున్నాము దస్తరం.
మణుమానిక్యాలు అడవి తల్లి బిడ్డలు
పోడుమీద పలు కష్టాలు యేరువాకతో
మురిసిపోతున్నాము
శ్రమజీవులు పుడమి సంపద

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి : విదియ మ.1.02; ఉత్తరాషాడ సా.5.00; రా.వ.9.25ల 11.11. | శనివారం 30-06-2018

**మేషం** : ఇంటా బయటా సమస్యలు తలెత్తినా తెలివితో పరిష్కరిస్తారు. ధనాదాయం బాగున్నా ఊహించని ఖర్చుల వల్ల ఒడిదుడుకులు తప్పవు. మొండి బాకీలు సైతం వసూలు అవుతాయి. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. కపటం లేని మీ ఆలోచనలు, సలహాలు మీకు అభిమానుల్ని సంపాదించి పెడుతుంది. **వృషభం** : విదేశీ యత్నాలలో కొన్ని అవాంతరాలు ఎదురైనా విజయం సాధిస్తారు. వ్యాపారాభివృద్ధికి కొత్త కొత్త ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. రుణ విముక్తులు కావాలనే మీ ఆలోచన ఫలిస్తుంది. సోదరీ, సోదరులతో కలహాలు తలెత్తుతాయి. **మిథునం** : రవాణా రంగాల వారికి ప్రయాణీకులతో ఇబ్బందులను ఎదుర్కొంటారు. డాక్టర్లు అరుదైన శస్త్ర చికిత్సలను సమర్థంగా పూర్తి చేస్తారు. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడుపుతారు. పెద్దల ఆరోగ్యములో మెళకువ అవసరం. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసు కుంటారు. **కర్కాటకం** : రాజకీయ నాయకులకు మంచి పేరు, ఖ్యాతి లభి స్తుంది. రవాణా వ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించండి. స్త్రీలకు తలపెట్టిన పనిలో ఆటంకాలను ఎదుర్కొంటారు. అనవసరపు సంభాషణ వల్ల సహోద్యోగులతో ఆకస్మిక భేదాభిప్రాయాలు తలెత్తే ఆస్కారం ఉంది. ప్రముఖుల కలయికతో పనులు పూర్తవుతాయి. **సింహం** : ఇతరులను ధనసహాయం అడగటానికి అభిజాత్యం అడ్డువస్తుంది. వృత్తుల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఉద్యోగ స్తులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. షాపు గుమాస్తాలు, అకౌంట్లకు ఒత్తిడి, పనిభారం అధికం. **కన్య** : బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. కుటుంబీకుల కోసం నూతన పథకాలు రూపొందిస్తారు. పోస్టల్, టెలిగ్రాఫ్, కొరియల్ రంగాలవారికి శ్రమాధిక్యత. జూదాల్లో ధననష్టం, చికాకులు ఎదుర్కొంటారు. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం ఆలోచన విరమించుకోవడం మంచిది. **తుల** : చిన్ననాటి వ్యక్తుల కలయిక సంతోషం కలిగిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల పనివారికి ఒత్తిడి, చికాకులు వంటివి అధికమవుతాయి. గతంలో నిలిపి వేసిన వ్యాపారాలు, పనులు పునః ప్రారం భించేందుకు చేయు యత్నాలు కలిసివస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** :ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంలో చికాకులు తొలగిపోయి మానసిక ప్రశాంతత నెలకొంటుంది. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. రాజకీయ నాయకులకు ఊహించని మార్పులు చోటు చేసుకుంటాయి. **ధనుస్సు** : ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా సాగుతాయి. లౌక్యంగా పనులు చక్కబెట్టుకోవాలి. ఆస్తి, స్థల వివాదాలు కొలిక్కివస్తాయి. పాత మిత్రుల కలయికతో మీలో కొత్త ఉత్సాహం చోటుచేసుకుంటుంది. విద్యార్థులకు తోటివారి కారణంగా చికాకులు తప్పవు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పోటీతత్వము పెరుగుతుంది. **మకరం** : ఆదాయ వ్యయాలకు ఏమాత్రం పొంతన ఉండదు. మీ మాటే నెగ్గాలనే పట్టుదల మంచిది కాదు. స్త్రీలకు ఆరోగ్యంలో చిన్న చిన్న చికాకులు తలతెత్తగలవు. జాగ్రత్తలు అవసరం. బ్యాంకు వ్యవహారాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ సంస్థల్లోని వారు తోటి వారితో స్నేహ భావంతో సంచరిస్తారు. **కుంభం** :మీ శ్రీమతి వైఖరిలో మార్పు సంతోషం కలిగిస్తుంది. ఆత్మీయుల రాకతో గృహం కళకళలాడుతుంది. ప్రయాణాల్లో ఊహించని చికాకులను ఎదురవుతాయి. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. హామీలు, మధ్య వర్తిత్వాలకు దూరంగా ఉండటం క్షేమ దాయకం. కొబ్బరి పండ్ల పూల వ్యాపారులకు కలిసిరాగలదు. **మీనం** : ప్రియత ములతో విరామ కాలక్షేపాలతో పాల్గొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహిం చండి. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్న తనంగా భావించకండి. రావలసినధనం అనుకోకుండా చేతి కందుతుంది.

## జీసీసీ గ్యాస్ గొడౌన్ తనిఖీ



అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న జీసీసీ గ్యాస్ గూడవున్, జీసీసీ గ్యాస్ కార్యాలయని జీసీసీ మేనేజర్ మురళి కృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు... గిరిజనులకు అందుతున్నా గ్యాస్ కనెక్షన్లపై అరా తీశారు.. అన్ని సక్రమంగా ఉన్నాయని సంతృప్తి చెందారు.. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉజ్వల పథకం భాగంగా మండలం లోని అనంతగిరి, భీమవరం, నశీదకోట, గారుగుబిల్లి, చిలకలగెడ్డ గ్రామంలో సుమారు 170 గిరిజనులకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో జీసీసీ సూపర్డెంట్ సువర్ణ రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారున.

### అవంతీ ఇంజినీరింగ్ కాలేజ్ లో క్యాంపస్ ఇంటర్వ్యూ లు

భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కాలేజ్ లో క్యాంపస్ ఇంటర్వ్యూ లు జూన్ 30 ,జూలై 1,2 తెదీల వరకు మూడు రోజులు పాటు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కృష్ణయ్య తెలిపారు.

## సత్యదేవున్ని దర్శించిన ఐఎఫ్ఎస్ అధికారులు.



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని శుక్రవారం ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)అధికారిణి శ్రీమతి నందిని సలారియ మరియు అనంత శంకర్ (ఐఎఫ్ఎస్) లు కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. వారికి ఆలయ మర్యాదలతో పిఆర్వో తులా.రాముడు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరము వేదపండితులు వేదాశీస్సులు అనంతరం పిఆర్వో తులా.రాముడు వారికి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ,ఈవో సీసీ గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు గాడేపల్లి.వెంకట్రావు ఆద్వర్యంలో వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్.జితేంద్ర,ఏసి ఈరంకి. జగన్నాధరావు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ, ఈవో సీసీ గణపతి, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేసారు.

## వనితా మరియు వాసవి క్లబ్ ఆద్వర్యంలో పాఠ్యాంశ పుస్తకములు పంపిణీ



అన్నవరం:. తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రావిచెట్టు సెంటర్ నందు ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం వనిత క్లబ్ మరియు వాసవి క్లబ్ ఆద్వర్యంలో డాన్ టు డస్క్ ప్రోగ్రామ్ ను పురస్కరించుకొని విద్యార్థిని,విద్యార్థులకు పాఠ్యాంశ పుస్తకములను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో రవిమాష్టారు,వనితా క్లబ్ ప్రెసిడెంట్ నేతి.మమత,కోశాధికారి రాధ మరియు కవిత,సత్య,అన్నపూర్ణ,కుమారి,చంద్రకళ,పార్వతి మరియు వాసవి క్లబ్ తరపున ప్రెసిడెంట్ రమేష్, కోశాధికారి రాజేష్,మురళి, సతీష్, మట్టా.నాని,గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ కూలర్ అందజేత



విశాఖపట్నం : లయన్స్‌క్లబ్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్ కమిటీ వారి ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ దరి వైర్‌లైస్ కాలనీలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు లయన్స్‌క్లబ్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్ తరపున ప్యూరిఫైడ్ వాటర్ కూలర్‌ను అందజేయడం జరిగింది. 36 వేల రూపాయలు విలువ చేసే ప్యూరిఫైడ్ వాటర్ కూలర్‌ను లయన్ సమయమంతుల సోమరాజు మంగామణి దంపతులు కొనుగోలు చేసి వారి కుమారుడు స్వర్గీయ ఎస్.వి.కె.జగదీష్ పేరున అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి.ఎస్.ఎస్.వి. వర్మ హాజరయి ప్యూరిఫైడ్ వాటర్ కూలర్‌ను ప్రారంభించి పాఠశాలకు అందజేశారు. ఈసందర్భంగా ముఖ్య అతిథి డి.ఎస్.ఎస్.వి.వర్మ ప్రసంగిస్తూ నార్త్ ఈస్ట్ లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సంస్థ ఉన్నతికి దోహదపడాలని సభ్యులకు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ తరపున కమిటీ సభ్యులు గత కొంత కాలముగా అనేక రకాలుగా మా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కె.గాంధీ, లయన్ ఎస్.సోమరాజు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు వి.ఆనందం, సి.కృష్ణమూర్తి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రేపే భగవాన్ సత్యసాయి సేవాసమితి 16వవార్షికోత్సవం

భీమునిపట్నం : స్థానిక భగవాన్ సత్యసాయి సేవాసమితి 16వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించబడునని సేవాసమితి సభ్యులు చెప్పారు. ఆదివారం ఉదయం 4.45 ఓంకారం, సుప్ర భాతం, నగర సంకీర్తన కార్యక్రమాలతో ప్రారంభ మవుతుందని, సాయంత్రం బాలవికాస్ విధ్యార్ధులచే సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రూపు 2సర్టిఫికేట్ లు పంపిణీ,వక్తలచే ప్రసంగం, పేద విద్యార్ధులకు నోట్ పుస్తకాలు పంపిణీ, రాత్రి 8గంటలతో హారతి తో కార్యక్రమం ముగియనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంకు భక్తులు అందరూ పాల్గొవాలని కోరారు.

## పలు పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసములు



గొలుగొండ : పాత కేడిపేట, ఏఎల్‌పురం, చోద్యం, కొంగసింగి పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసములు కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు సుమారు 150 మంది చిన్నారులకు బడిలో చేర్చుకొని పలకపై ఓనమాల విద్యార్థులతో దిద్దించారు. ఈ సందర్భంగా గొలుగొండ జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో చిన్నారులను చేర్పిస్తే ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన విద్యనందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజన సదుపాయం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమణ, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, లవ కుశ, సత్యనారాయణ, టీడీపీ నాయకులు ముప్వల బుజ్జి, స్కూల్ కమిటీ చైర్మన్ రమణ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు శిక్షణ

విజయనగరం: స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ మరియు అప్లైడ్ న్యూట్రిషియన్‌లో 2018-19 ఏడాదికి భారత పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సంయుక్తంగా కోర్సులు ప్రవేశపెడుతున్నాదని జిల్లా పర్యాటక శాఖ ఒకప్రకటనలో పేర్కొంది. బిఎస్సీ (హెచ్.ఎమరియు హెచ్) 3ఏళ్ళ డిగ్రీకోర్సుకు ఇంటర్‌లో 50 శాతం మార్కులు దాటిన 22 ఏళ్ళ వారి నుండి దరఖాస్తులు ఆహానించారు. ఈ కోర్సు రెండున్నరేళ్ళు ఉంటుంది. దీనితో పాటు ఎఫ్.బి, ప్రొడక్షన్, సర్వీస్, ఫ్రంట్ ఆఫీసు, హౌస్ కీపింగ్ నేర్పించి 6 నెలలు ప్రముఖ ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తారు. ఇక క్రాఫ్ట కోర్సు ఇన్‌ఫుడ్ ప్రొడక్షన్ మరియు పెటిసరి కోర్సుకు ఎస్.ఎస్.సి పాసై 25ఏళ్ళు లోపు వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. ఒక ఏడాది దేశవిదేశ వంటకాలు నేర్పించి 6 నెలలు ప్రముఖ ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తారు. సర్టిఫికెట్ కోర్స్ ఇన్‌ఫుడ్ మరియు బేవరేజ్ సర్వీస్ కోర్సుకు ఎస్.ఎస్.సి పాసై 25ఏళ్ళు లోపు వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. ఈ కోర్సులో ఐదు నెలలుపాటు రెస్టారెంట్ మరియు బార్ సరీ&్వస్ నేర్పించి 1 నెల ప్రముఖ ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తారు. ఈ కోర్సులు పూర్తి అయ్యాక ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ హోటళ్లు, ప్రముఖ ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో నూరు శాతం ఉద్యోగాల అవకాశం వుంటుంది. స్కాలర్‌షిప్, బ్యాంకులోన్, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. బాలబాలికలకు వేర్వేరు వసతి సైకర్యం వుంది. ఇతర సమాచారానికి అడ్మిషన్స్ ఓ-ఆర్డినేటర్ కె.శివరామకృష్ణ, సెల్ నెంబరు: 97004 40604, 97013 43846 సంప్రదించవచ్చు.

# జూలై 20లోగా క్లెయిమ్స్, డిస్పోజల్స్ పూర్తి

**- జూలై 1 నుండి 31వతేదీ వరకూ పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ చేయాలి**

**- ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా**





విశాఖపట్నం: ఓటర్ల జాబితాలో సవరణలు, తప్పులు, డూప్లికేషన్లు, మరణించిన వారి పేర్ల తొలగింపుల కార్యక్రమం జూలై 20లోగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన సమ్మరీ రివిజన్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూలై 20 తర్వాత ఇఆర్‌ఓ నెట్ ఫ్రీజ్ చేయడం జరుగుతుంది.

కావున ఈ లోపలే డేటా అంతా నమోదు చేయాలని, సవరణా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ స్టేషన్లను భౌతికంగా తనిఖీ చేసి శిథిలావస్థలో నున్నవి, ఓటర్లు ఎక్కువగా వున్నవి, రెండేసి పోలింగు స్టేషన్లు ఒకేచోట వున్నవాటి వివరాలను నివేదిక రూపంలో అందించాలని అన్నారు. జూలై 1 నుండి 31 వరకూ పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తి కావాలని, ఆగస్టు 10 నుండి 19 వరకూ చీఫ్ ఎలక్షన్ అధికారి వారు రేషనలైజేషన్ వేసి, 20వతేదీన జాబితాను అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. జూలై 20 లోపల పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి ముసాయిదా జాబితాలపై, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ పై చర్చించి, తుది జాబితాలను తయారుచేయాలని అన్నారు. ఇంటింటికి సర్వే చేసి జనవరి 1, 2019 నాటికి 18 సంIIలు నిండిన అర్హులైన వారందరినీ ఓటర్లుగా చేర్పించాలన్నారు.

సంయుక్త కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ సమ్మరీ రివిజన్ షెడ్యూలు ప్రకారంగా కార్యక్రమాలన్నిటిని పూర్తి చేస్తామని తెలిపారు. ఇవిఎం గొడౌన్ల నిర్మాణాలు సిద్ధమయ్యాయని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ-2 డా.ఎ.సిరి, డిఆర్‌ఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఇఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలు హాజరైనారు.

# పాడేరు ఎజెన్సీ సంతల్లో విజిలెన్స్ తనిఖీలు ...

**నిత్యవసర వస్తువుల్లో నాణ్యత , కొలతలు లేనట్లు గుర్తించిన అదికారులు .....**

**గిరిజన కార్పొరేషన్ లో తనిఖీలు నాణ్యత లేని నిత్యవసర వసువులను గుర్తించిన అదికారులు ....**



పాడేరు : పాడేరు ఎజెన్సీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం నిర్వహిస్తున్న సంతల్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు , తూనికల కొలతలశాఖ , ఆహారభద్రత అదికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిఎస్పి పి.ఎం నాయుడు వివరాలు వెల్లడించారు . పాడేరు ఎజెన్సీ ప్రాంతంలో నిర్వహిస్తున్న వారాంతపు సంతల్లో కొనుగోలు చేస్తున్న వస్తువుల్లో నాణ్యత తో పాటుగా సరైన కొలతలు వుండటంలేదన్న సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ డి.కొటేశ్వరావు అదేశాలతో తూనికల కొలతలశాఖ , ఆహారభద్రత అదికారులు సంయుక్తంగా తనిఖీలు చెపట్టామన్నారు.

తనిఖీల్లో 150 కేజిల కారం తో పాటుగా పలు నిత్యవసర వస్తులను గుర్తించమన్నారు .

అదేవిదంగా పాడేరు గిరిజన కార్పొరేషన్ వద్ద సోదాలు నిర్వహించమని అందులో కొన్ని వస్తువుల్లో నాణ్యత లేనట్లుగా గుర్తించమన్నారు .

మొత్తం 11 మందిపై కేసులు నమోదు చేశామని అన్నారు . ఈ తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సి.ఐ లు శ్రీనివాష్ , నారీమణి , ఎస్ .ఐ రమేష్ , తూనికల కొలతలశాఖ అధికారి రంగారెడ్డి , ఆహారభద్రత అదికారి వేణుగోపాల్ సిబ్బంది పాల్గున్నారు .

## బియ్యం, వంట సామానులు పంపిణీ



భీమునిపట్నం : స్థానిక ఎగువపేట 22 వార్డ్ లో నివసిస్తున్న కారి పరదేశి ఇంటిలో షార్ట్ సర్క్యూట్ అవడం వళ్ళ సుమారు ఏబైవేల రూపాయులు విలువ చేసే సామానులు పూర్తి గా ధ్వసం అయ్యాయి.వారికి భీమిలి టి.డి.పి డివిజన్ పార్టీ అధ్యక్షులు గంటా. నూకరాజు,కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ లు బియ్యం వంట సామానులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొక్కిరి అప్పన్న, మారోజు సంజీవ్,కనకల అప్పలనాయుడు, కాసరపు నాగరాజు, అప్పికొండ నూకరాజు, పి.లక్ష్మికుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అహింసాయుత శాఖాహార ర్యాలీ



శాఖాహార ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు : చింతపల్లి మండలం భీమసింగి గ్రామం శ్రీశ్రీశ్రీ పాకలపాటి గురు దేవుల ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పాకల పాటి గురుదేవుల జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అహింసాయుత శాఖాహార ర్యాలీని ఘనంగా నిర్వహిచారు. ఈ ర్యాలీ 28న ప్రారంభించి చింతపల్లి, లోతుగెడ్డ జంక్షన్, వెలగలపాలెం, కేడిపేట, కొయ్యూరు, గొలుగొడ మండలంలో ప్లెకార్డులతో పట్టు కొని ఆరోగ్యంగా ఉండాలంటే మాంసా హారం వద్దని శాఖాహారం ముద్దని, మానవ సేవ మాధవ సేవలని నినాదాలు చేసు కుంటూ ర్యాలీ చేశారు. ఈ ర్యాలీలో సుమారు 300 మంది పాల్గన్నారు. అనంతరం ముఖ్యమైన కూడలి వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిరిమిడ్ మాస్టర్లు రజిత, దేవి తదితరులు మాట్లాడుతూ జ్ఞానం చేస్తే మనిషి ప్రశాంతత సంపూర్ణ ఆరోగ్యం ఉంటారన్నారు. నీ కారణంగా జీవులు బాధకు గురైతే నీవు దు:ఖాన్నే ఫలితంగా పొందుతావన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మేన్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా సంప్రదించండి

***ఉత్తరనియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు***



కంచరపాలెం : ప్రజ సమస్యలపై స్థానిక ప్రజలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తనను సంప్రదించవచ్చని ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు స్పష్టం చేశారు. ఈ మేరకు జీవీఎంసీ 35వ వార్డు పరిది కైలాసపురం డి.ఎల్ .బి కల్యాణమండపం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గున్న ఆయన ఈసందర్భంగా మాట్లడుతూ ఉత్తరనియోజక వర్గాన్ని ఉత్తమ నియోజకవర్గంగా తీర్చి దిదలనే లక్షంతో రాజకీయాలకు అతితంగా అనేక అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు . ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించామని స్థానిక ప్రజల అవసరాల నిమిత్తం కొన్ని కొలనీల్లో సామాజిక భవనాలు నిర్మించామన్నారు. అదే విదంగా వార్డుల్లో ఎటువంటి సమస్యలు ఉన్న లేక ఎటువంటి అబివృద్ధి పనులు చేపట్టాలన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో బాగంగా 35, 37, 40 వార్డుకు సంబందించి మొత్తం 500 మంది లబ్ది దారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసామన్నారు .కార్యక్రమంలో తహశీల్ధార్ నాగభూషణం, టీడీపి, బీజేపీ వార్డు నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేసిన

## జనసేన పార్టీ సేవాదళ్ ఇన్‌ఛార్జి శెట్టి చిరంజీవి



అచ్యుతాపురం : పేద రోగులకు సహాయం చేయడం ఆనందంగా వుందని యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ సేవాదళ్ ఇన్‌ఛార్జి శెట్టి చిరంజీవి అన్నారు. మండలంలోని మత్స్యకార గ్రామమైన పూడిమడక శివారు పల్లిపేటలో పక్షవాతంతో బాధ పడుతున్న కాండ్ర మంగరాజుకు ఆయన శుక్రవారం వైద్య ఖర్చులు నిమి త్తం రూ.5వేలు అందజేశారు. మిగతా వైద్య ఖర్చులకు సహాయం అందించడానికి ముందుకు వచ్చిన పూడిమడక జనసేన పార్టీ కార్యకర్త లను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాడెం సూరి అప్పారావు, డి.ఎమ్. విజయమాత నాయుడు, మేరుగు ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు బెగడ అప్పలరాజు, కాశీ రమణ, మేరుగు వసంతరావు, కారి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి ఎల్‌ఒసిని అందజేసిన చింతకాయలు రాజేష్


ఎల్‌ఒసిని అందజేస్తున్న రాజేష్

నర్సీపట్నం : ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేసిన రూ 50,000 ఎల్‌ఓసిని తెలుగుదేశం యువ నాయకులు చింతకాయల రాజేష్ రామవరపు రవిరాజుకు అందజేశారు. నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన రామవరపు రవిరాజు నరాల పొంగు వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తమై విశాఖపట్నంలోని సెవెన్ హిల్స్ ఆస్పత్రికి వెళ్లగా రూ 50 వేలు అవుతుందని వైద్యులు చెప్పారు. రహదారులు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ద్వారా సహాయం చేయమని అర్థిస్తూ రవిరాజు ముఖ్యమంత్రి గారికి విన్నవించుకున్నారు. మంత్రి అయ్యన్న పాత్రుని లేఖను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రవిరాజుకు చికిత్స నిమిత్తం రూ 50,000 మంజూరు చేస్తూ ఎల్‌ఓసిని మంజూరు చేశారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో యువ నాయకులు సిహెచ్ రాజేష్ ఎల్‌ఓసిని రవిరాజుకు అందజేశారు.

### ఊరట కలిగించిన వర్షం

యలమంచిలి రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు రోజు లుగా కురుస్తున్న వర్షాలకు విత్తనాలు వేయడానికి రైతులు సిద్ధమౌతున్నారు. అలాగే తీవ్ర ఎండలకు ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది.

RAMANUJAN & RAMAN
Dwarakanagar- Gopalapatnam-Sujathanagar
98850 80592
OFFERS COACHING for
IIT - NEET - BITSAT



NEELAM
COMPUTER BAZAR
47-15-4, Above Vagdevi Book Store, 1st Floor Dwarakanagar,
VISAKHAPATNAM - 530 016. Website : neelamcomputerbazar.tk

# ఏజన్సీలో వైద్యులు అప్రమత్తంగా ఉన్నారు ఆందోళన చెందొందు

- ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే ప్రభుత్వ వైద్యులను సంప్రదించండి
- డెంగ్యూ, మలేరియా వ్యాప్తి నియంత్రణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలి
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి, కలుషిత నీటిని త్రాగవద్దు
- గిరిజనులకు భరోసా ఇస్తున్న కలెక్టర్





విశాఖపట్నం: జిల్లాలోని 11 ఏజెన్సీ మండలాల్లో ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉన్నారని, ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ గిరిజనులకు బరోసా ఇచ్చారు. ఆరోగ్య పరంగా ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని విజ్ఞప్తిచేశారు. శుక్రవారం పాడేరు, అరుకు మండలాల్లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అక్కడి ఆరోగ్య పరిస్థితులను సమీక్షించారు. ఆసుపత్రులను సందర్శించి రోగులను పరామర్శించారు. వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అత్యవసరమైతే కె.జి.హెచ్.కి తరలించాలని సూచించారు. ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని రోగులకు బరోసా ఇచ్చారు. అంబులెన్సులను, ఔషదాలను, సిద్దంగా ఉంచుకోవాలని ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లను ఆదేశించారు.

పాడేరు మండలం గుడివాడ కాలనీలోను, అరకు బి-కాలనీలోనూ కలెక్టర్ పర్యటించి చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గుడివాడ కాలనీలో త్రాగునీటి బోరు బావిని కలెక్టర్ పరిశీలిస్తూ ఆ నీటి శాంపుల్లను వెంటనే పరీక్షకు పంపాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో యాబైశాతం జ్వరాలు తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ముందుస్తుగానే అన్ని గ్రామాల్లో పిన్‌పాయింట్ ప్రోగ్రాంను అమలు పర్చామని, నాలుగు లక్షలకు పైబడి దోమ తెరలు పంపిణీచేశామని, మొదటివిడత మలాథియాన్ పిచికారీ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో పూర్తిచేశామన్నారు.

డెంగ్యూ జ్వరాలపై ప్రైవేట్ ఆసుపత్రుల్లో నిర్థారణ జరగదని, ఒక్క కె.జి.హెచ్.లోనే నిర్థారణ పరీక్షలు జరుగుతాయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 36 పిహెచ్‌సిలతోపాటు ఏరియా ఆసుపత్రులు కుడా ఉన్నాయన్నారు. మలేరియా జ్వరాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన శిబిరాలు, ర్యాలీలను కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఆక్రమణ భూముల్లో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

యానాం : కోరంగి ఆత్రేయపాయ వెంబడి ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనంచేసుకొని పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని దరియాలతిప్ప రైతు సంఘ మాజీ అధ్యక్షుడు, సామాజి కార్యకర్త మల్లాడి సత్తిబాబు డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి కొందరు దళారులు పుదుచ్చేరికి చెందిన వందలాది ఎకరాలను ఆక్రమించుకుని తొలుత ఇటుక బటిటలను నిర్మించుకుని ఆ తరువాత చెరువులు తవ్వి ఆ చెరవులో ఆక్వా కల్చర్ సాగుచేసుకుంటూ లక్షలు గడించుకుంటున్నారన్నారు. ప్రభుత్వ భూములను సమగ్ర విచారణ జరిపి వాటిని తీసుకోవాలని గత మూడు సంవత్సరాల క్రింతమే ఫిర్యాదుచేయడం జరిగిందన్నారు. అధికారులు పట్టించుకోక పోవడ వలన అక్రమణదారుల చేతిలోనే ఈ భూములు ఉన్నాయన్నారు. సంవత్సరం క్రింతం ఈ నదీపాయ వెంబడి ఉన్న రొయ్యలచెరువుల సాగును నిలుపుదల చేయాలని దీనివలన ఏటిగట్టులు ముప్పుబారీన పడే ప్రమాదం ఉందని దవళేశ్వరం ఇరిగేషన్ అధికారులు యానాం రెవెన్యూ అధికారులకు నోటీసులు జారీచేశారు. ఈ వ్యవహారం దవళేశ్వరం, యానాం అధికారుల మధ్య ఏడాది గడిచినప్పటికీ ఆక్రమణదారులు రొయ్యలసాగు యదేచ్ఛగా కొనసాగించారు.

ఇప్పటికైనా అధికారులు రొయ్యల చెరువులు వేయకుండా చర్యలు చేపట్టి తప్పుడు దృవీకరణ పత్రాలు సృష్టించిన ఆక్రమణదారులపైన కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేసారు. ఈ భూములను స్వాధీనం చేసుకొని నిరుపేదలకు భూపట్టాలు పంపిణీ చేయాలని ఈ వ్యవహారంపై పుదుచ్చేరి, లెఫ్ట్ నెంట్ గవర్నర్ కిరణ్‌బేడి, ముఖ్యమంత్రి వి. నారాయణసామికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావుకు, పరిపాలనాధికారి దవులూ రి సుబ్రమణ్యేశ్వరరావకు విజ్ఞప్తిచేయ నున్నట్లు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా



కాకినాడ : మోనూ చార్జీలు, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏపి మధ్యాహ్న భోజన పథక కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షురాలు జి.బేబీ రాణి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైయివేటు సంస్థలకు అప్పగించరాదని డిమాండ్ చేసారు. ఈ చర్యలతో 15 సంవత్సరాలుగా పని చేస్తున్న 85 వేల మంది మహిళలు ఉపాధి కోల్పోతారన్నారు.

అలాగే వర్కర్లు,హెల్పర్లకు 5 వేల రూ కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. పిల్లలకు ఇచ్చే మెనూ చార్జి 10 రూపాయిలు పెంచాలన్నారు. బిల్లు బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకురాలు స్వరూపరాణి, మధ్యాహ్నభోజన కార్మికుల పాల్గొన్నారు.

# అధ్యాపకులను నియమిచకుంటే ఆమరణదీక్షే




కాకినాడ /ఏలేశ్వరం : తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అధ్యాపకులను నియమించక పోతే ఆమరణదీక్ష చేపడతామని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ అధికార్ హెచ్చరించారు.శుక్రవారం ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మ్యాథ్స్, బోటనీ అధ్యాపకులను నియమించాలంటూ విద్యార్థినీ విద్యార్థులు రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వైఎస్సార్, సిపిఎం, ఆమ్ ఆద్మీ తదితర పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ జిల్లా కన్వీనర్ అధికార్ మాట్లాడుతూ అద్యాపకులు నియమించాలంటూ గతంలో విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలు చేపట్టినా అధికారులు ఏమాత్రం స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత శుక్రవారం విద్యార్థులు ధర్నా చేసినా ఫలితం లేదన్నారు. విద్యార్థులు అధ్యాపకులను నియమించాలంటూ రోడ్లెక్కడం చూస్తుందంటే ప్రభుత్వ పాలన ఏవిధంగా ఉందో అవగతమవుతుందన్నారు. విద్యార్థులకు అన్నివసతులు కల్పిస్తూ పూర్తి స్థాయిలో అధ్యాపకులకులను నియమించకుంటే ఆమరణ దీక్ష చేపడతామని అధికార్ హెచ్చరించారు. అనంతరం వైఎస్సార్‌సిపీ నాయకులు అలమండ చలమయ్య మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటే వారి బంగారు భవిష్యత్‌పై తీవ్ర ప్రభావంపడుతుందని ఆవేదన వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు, పలువురు నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అద్భుత విజయాలు సాధించాలి

తాళ్లరేవు : ఇంజనీరింగ్ విద్యలో పట్టుదల క్రమశిక్షణతో నేర్చుకుంటే అద్భుత విజయాలు సాధించవచ్చని ఎపిఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్సరీ అన్నారు. తాళ్లరేవు మండలంలోని కోరంగి కైట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అభియాన్ కార్యక్రమం ద్వారా పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు జరిగాయి సృజనాత్మకపై విద్యార్థులకు ఆయన మూడు గంటలపాటు అవగాహన కల్పించారు. ప్రతివిద్యార్థికి ప్రథమిక దశలో ఆలోచనలు చాలా పరిమితంగా ఉంటాయన్నారు. ఉన్నత చదువులవైపు అడుగులువేసే సమయంలో ప్రతివిషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే అద్భుతాలు సాధించవచ్చన్నారు. మెదడకు పని పెంచే విధంగా విద్యార్థిలు ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కైట్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ యేడిద రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, సుబాస్, కాశీరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏ పి ఆశావర్కర్ల యూనియన్ (సీఐటియూ) సమ్మె నోటీసు



విశాఖపట్నం : సింహాచలం అంధ్రప్రదేశ్ ఆశావర్కర్ల యూనియన్ (సీ ఐ టి యూ ) ఆధ్వర్యంలో వివిద డిమాండ్లు కోరుతూ జూలై 4 వ తేదీనుంచి 9 వరకు సమ్మె చెయ్యనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి తెలియజేస్తూ సమ్మె నోటీసును సింహాచలం ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో డాక్టరు జగదీష్ గారిని కలిసి ఆయనకీ ఆశవర్కర్లు మరియు సిటు నాయకులు కలిసి అందజేశారు ఈ కార్యక్రమంలో సీ ఐ టి యూ ఆశాకార్యదర్శి దాడి కళావతి, సిటు గోపాలపట్నం సభ్యులు ముద్దాడ వర్రపసాద్, ఉపాధ్యక్షులు పి శ్యామల, కె పుష్పలత, ఎస్ లక్ష్మీ, పి దివ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కె .కోటపాడు 30 పడకల ఆసుపత్రిలో డాక్టర్లు కొరత

## స్టాఫ్ నర్సే పెద్ద దిక్కు

### సిపిఎం నాయకుల పరిశీలనలో వెల్లడి

దేవరాపల్లి : నాలుగు మండలాలకు పెద్ద దిక్కైనా కె .కోటపాడు 30 పడకల ఆసుపత్రిలో వైద్యం కరువైంది. పుర్తి స్థాయిలో డాక్టర్లు ఉండాల్సిన ఈ అసుపత్రిలో అరకొర వైద్యాలతో కొట్టుమిట్టులాడుతుంది, అది రాత్రి పూట ఏ ఒక్క డాక్టరు ఉండకపోవడం శోచనీయం .ఇక్కడ స్టాఫ్ నర్సు పెద్ద దిక్కు మరో పక్క నాసిరకం భోజనంతో రోగులు అవస్థలు పడుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో సిపిఎం బృందం శుక్రవారం సాయంత్రం ఆసుపత్రిని పరిశీలించి, రోగుల అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి .వెంకన్న, మండల కార్యదర్శి జి .చింతలు, ఈ .నాయుడు బాబు, వి.సూర్యనారాయణ మాట్లడుతూ 30 పడకల అసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరచకపోతే పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. దేవరాపల్లి, అనంతగిరి, వేపాడ కె .కోటపాడు మండలాలకు చెందిన ప్రజలు వైద్య సేవల కోసం వందల సంఖ్యలో రోగులు వస్తుంటారన్నారు. అయితే అరాకొరా వైద్యులతో పగటి పూట వైద్యం అందిన, రాత్రి పూట వైద్యులు ఎవరు లేకపోవటంతో రోగులు మరింత అవస్థలు పడుతున్నారని అవేదన వ్యక్తం చేసారు. ఉన్న డాక్టర్లు కూడా విశాఖ నుంచి రాకపోకలు సాగిస్తున్నారని అరోపించారు. దింతో రోగులు ప్రవేటు వైద్యులను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. రాత్రి పూట గర్భిణీ స్త్రీలు ప్రమాదకర పరిస్థితిలో వస్తె దిక్కులేని స్థితిలో స్టాఫ్ నర్స్ విశాఖ కె .జి .హెచ్ కు తరలించడం జరుగుతుందన్నారు.

దినిపై జిల్లా వైద్యాధికారులు, ప్రజాప్రతినిదులు పర్యవేక్షణ లేకపోవటంతో ఇక్కడ వైద్యం దారుణంగా మారిందన్నారు. ఎప్పటికైనా సక్రమంగా వైద్యం అందించాలని, లేని పక్షంలో భారీ ఎత్తున అందోళన చేస్తామని తెలిపారు .

## జగన్ పాదయాత్ర దిగ్విజయంపై సత్యదేవునికి పూజలు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో వైస్సార్ పార్టీ అధ్యక్షులు వైస జగన్మోహనరెడ్డి పాదయాత్ర రెండువందల రోజులు విజయవంతంగా పూర్తిచేసుకుంటూ దిగ్విజయంగా కొనసాగిస్తున్న సందర్భంగా అన్నవరం వైస్సార్ పార్టీ నాయకులు స్థానిక సత్యదేవుని తొలిపావంచ వద్ద స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి జై జగన్ అంటూ నినాదాలు చేసి ఇచ్ఛాపురం వరకు ఎటువంటి ఆటంకాలు లేకుండా జగన్ ఆ భగవంతుడు ఆయురారోగ్యములు ప్రసాదించాలని స్వామివార్ని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు రాయవరపు.బాస్కరరావు, మాజీ మండల అధ్యక్షు డు శెట్టిబత్తుల.కుమార్ రాజా, కొండపల్లి. అప్పారావు, దడాల.సతీష్, ధారా. రమణ, తాడి.సత్యనారాయణ, రాయి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళము

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి హైదరాబాద్‌కి చెందిన యస్.చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి కృష్ణకుమారి లు రూ.1,00,116/- విరాళమును ఏసి ఈరంకి.జగన్నాధరావుకు అందజేశారు. దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం జూలై 12వ తేదీన గుడిమెట్ట.వెంకటరెడ్డి, కాసులు పేరున అన్నదానం జరిపించాలని కోరారు.

# పోలేకూరు సర్పంచ్‌పై ఎస్సీఎస్టీ అట్రసిటీ కేసు నమోదుచేయాలి దళితనాయకులు డిమాండ్

తాళ్లరేవు: అంగన్‌వాడి కార్యకర్తపై కులవివక్షత చూపిస్తున్న పోలేకూరు సర్పంచ్ మొండి హరిచిన్నారావుపై ఎస్సీఎస్టీ అట్రసిటీ కేసు నమోదు చేయాలని మండల దళిత సంఘ నాయకులు డిమాండ్ చేశారు. పోలేకూరు పంచాయతీ పరిధిలోని బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త సాధనాల మంగాదేవి విధులకు అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు సర్పంచి అడ్డంకులు కల్పిస్తు కులవివక్షత చూపుతున్నారని బాధిత అంగన్‌వాడీ కార్యకర్త తోటపేట గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు తోటపేటలోని అంబేద్కర్ స్మారక మందిరం వద్ద విలేఖరులతో మాట్లాడారు. పోలేకూరు పంచాయతీ పరిధిలోని తోటపేట 19వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న సాధనాల మంగాదేవికి కార్యకర్తగా ఏప్రిల్ 1న పదోన్నతి కల్పిస్తూ స్థానిక బిసి కాలనీలో 18వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో నియమించారన్నారు. నియమక పత్రంతో సర్పంచ్ మొండి హరిచిన్నారావును కలిసినట్టు చెప్పారు. బిసి పేటలో దళిత మహిళను అంగన్‌వాడీ కారయ్యకర్తగా అనుమతించేది లేదని సర్పంచ్ అడ్డుకున్నారని ఆరోపించారు. దీనిపై ఐసిడిఎస్ అధికారలకు ఫిర్యాదు చేసామన్నారు. అధికారులు వచ్చి సర్పంచి, గ్రామస్తులతో చర్చించినా తాను నియమకానికి అనుమతించలేదన్నారు. అప్పటి నుండి అంగన్‌వాడీ కేంద్రానికి తాళాలు వేశారన్నారు. తాళ్లలు వేసిన కేంద్రం బయటే కూర్చొని రావలసి వస్తుందన్నారు. ఈ విషయంపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా కులంపేరుతో దూషించి విధులకు ఆటంకం కల్గిస్తున్న సర్పంచ్ మొండి హరిచిన్నారావు పలువురుపై ఎస్సీఎస్టీ అట్రసిటీ కేసు నమోదుచేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఐసిడిసి, సిడిపిఒ, సిహెచ్‌ఎ దుర్గాదేవి వివరణ కోరగా జూన్ 15న తాను విధులలోకి చేరానని 16న తాళ్లాలువేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరచి ఆయా పిల్లలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందచేసినట్లు తెలిపారు. దీనిపై ఫిర్యాదు అందినదని పరిశీలిన చేసి కేసు నమోదుచేస్తామని కోరంగి ఎఎస్ఐ సుబ్బారావు తెలిపారు.

### సర్పంచ్‌ని తక్షణం అరెస్టుచేయాలి

యానాం: అంగన్‌వాడీ కార్యకర్త సాధనాల మంగాదేవిని కులవివక్షకు గురిచేస్తూ విధులకు ఆటంకం కల్గించిన పోలేకూరు సర్పంచి మొండి హరిచిన్నారావును మరో ముగ్గుర్ని తక్షణం అరెస్టుచేయాలని అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బడుగుబలరాం, ఎల్ వెంకన్నబాబులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అన్ని కులాల ఓట్లతో గెలిచి రాజ్యంగ బద్ధంగా ప్రమాణ స్వీకారంచేసిన సర్పంచ్ కులపరంగా వివక్ష చూపడం నేరమని అటువంటి వ్యక్తులను అరెస్టుచేసి సర్పంచ్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు సర్పంచ్ అయినా హరిచిన్నారావు కిరాయి గూండాల వ్యహరించాడం అతని నైద్యాన్ని బయట పెడుతుందన్నారు. పోలేకూరులో ప్రజల నుండి ప్రభుత్వ పథకాల అమలకు ముడుపులు తీసుకున్న వ్యక్తిఅని ఇటువంటి నాయకులు ఉండటంవలనే కులాలను రెచ్చగొట్టి పబం గడుపుకుంటున్నారన్నారు. ఇటువంటి వారు పదవులో ఉంటే సమాజం కుల ఘర్షణలు ఏర్పడతాయన్నారు.

ఇటువంటివారిని కారాగారంలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసు నమోదుచేసి కులవివక్షకు పాల్పడినందుకు చట్టపరంగా శిక్షించాలన్నారు. తక్షణం అరెస్టు చేయకపోతే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని హెచరించారు.

# పేదరికం కారణంగా.. చదువు ఆగిపోకూడదు..

## ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : పేదరికం కారణంగా చిన్నారుల చదువు మధ్యలో ఆగిపోకూడదని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పిల్లల్ని చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. వారికి అండగా ఉండి ఆదుకుంటామన్నారు. విశాఖ దక్షిణం 23వ వార్డు, జామీయా మజీదు ఎదురుగా ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని ఆధికారులను ఆదేశించారు. చిన్నారుల చదువులకు తన సొంత నిధులతో సాయం అందించారు. పలువురికి టెక్స్ట్ పుస్తకాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బంగారి రవిశంకర్, కేదారి లక్ష్మీ, నాసిఫ్, చింతకాయల వాసు, గుంపిన అప్పలరాజు, బొట్టా పరదేశీయాదవ్, వినయ్, సారిపిల్లి సంతోష్ పాల్గొన్నారు.

# ఒకే పర్యాయం 15కుపైగా వికసించిన బ్రహ్మ కమలాలు



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏ.యూ. ఉద్యోగి వాకా కోటిరెడ్డి నివాసంలో బ్రహ్మ కలమం పుష్పాలతో కనువిందు చేసింది. గురువారం అర్ధ రాత్రి సమయంలో ఇంటిలో నాటిని బ్రహ్మకమలం మొక్కకు ఒకే పర్యాయం 15కుపైగా పుష్పాలు వికసించాయి. రాత్రి 10 గంటల నుంచి వికసించడం ప్రారంభమై అర్ధ రాత్రి 12 గంటల సమయానికి పూర్తిస్థాయిలో విచ్చుకున్నాయి. సాధారణంగా బ్రహ్మ కమలం మొక్కలకు ఒకటి, రెండు పుస్పాలు పూయడం జరుగుతుంది. దీనిని భిన్నంగా ఒకే పర్యాయం పదిహేనుకుపైగా పుష్పాలు వికసించాయి. ఆకునుంచి కాడతో పుష్పాలు రావడం బ్రహ్మకమలం ప్రత్యేకత. గతంలో సైతం రెండు నుంచి మూడు పుష్పాలు వికసించడం జరిగిందని వాకా కోటిరెడ్డి తెలిపారు. ఒకే పర్యాయం ఇన్ని పుష్పాలు వికసించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీ బలోపేతానికి
# అహర్నిశలు కృషి చేస్తా
### నగర బీజేపీ కార్యదర్శిగా మోకిన సత్తిబాబు



విశాఖపట్నంః బీజేపీ నగర కార్యాలయంలో నగర అధ్యక్షులు శ్రీ ఎం నాగేంద్ర గారు మోకిన సత్తిబాబును బీజేపీ నగర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా 32వ వార్డులో సత్తిబాబు పార్టీకి చేసిన సేవలను గుర్తించి వార్డు స్థాయి నుంచి నగర స్థాయి బాధ్యతను అప్పగించడం జరిగింది. సత్తిబాబు మాట్లాడుతూ పార్టీ కోసం ఎంతో అంకిత భావంతో, చిత్తశుద్ధితో పని చేసినందుకు నామీద నమ్మకంతో నగర బీజేపీ శాఖకు నియామకం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీని బలోపేతం చేయటం కోసం అహర్నిశలు కృషి చేస్తానని వినయ విధేయతలతో నడుచుకుంటానని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, నరేంద్ర ప్రకాష్, మళ్ల వెంకటరావు, నగర ప్రధాన కార్యదర్శి ఎం రవీంద్ర రెడ్డి, కేశవకాంత్ పాల్గొన్నారు.

## ఇగ్నో 2018 జులై ప్రవేశాలకు ఆఖరు తేదీ పొడిగింపు
### ఇగ్నో ఆన్ లైన్ ప్రవేశానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తుంది

విశాఖపట్నంః ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జులై 2018 గాను సర్టిఫికెట్ ప్రోగ్రామ్స్ మరియు డిప్లొమా ప్రోగ్రామ్స్ లలో ప్రవేశానికి ఆఖరు తేదీని 15.07.2018 వరకు పొడిగించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా మరియు యానాం లలో నివసించు అభ్యర్థులు ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
అభ్యర్ధులు కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి తమ ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోగలరు. అభ్యర్థులకు ప్రవేశ రుసుము లేదు. డిగ్రీ, డిప్లొమా మరియు పి.జి డిప్లొమా ప్రోగ్రామ్స్ లలో చేరదలచిన అభ్యర్థులకు ఫీజు మినహాయింపు కలదు. SC/ST అభ్యర్థులకు ఉద్దేశించిన దరఖాస్తులు అధ్యయన కేంద్రాలలో/ప్రాంతీయ కేంద్రములో లభించును. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఇగ్నో విశాఖపట్నం కేంద్రానికి పంపించాలి. ఇగ్నోలో హిజ్రా లకు ఫీజ్ మినహాయింపు:- హిజ్రాలు ఉన్నత విద్యను అభ్యసించటంలో తోడ్పడే దిశగా ఇగ్నో హిజ్రా లకు అన్ని కోర్సులలో (పి .జి, డిగ్రీ, డిప్లొమో మరియు సర్టిఫికెట్ కోర్సులు) పూర్తి ఫీజ్ మినహాయింపు ఇవ్వటం జరుగుతున్నది. అటువంటి అభ్యర్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో గుర్తింపబడిన వైద్యుడు జారీ చేసిన ధ్రువపత్రాన్ని మరియు ఆధార్ కార్డు తో కలిపి జమ చేయవలెను.
**వివరాల కోసం** : ఉషోదయ జంక్షన్, ఎర్ని కాలనీ లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని 0891-2511200/300/400 ఫోన్ నంబర్స్ ద్వారా సంప్రదించవచ్చు లేదా డా. ఎల్. బుల్లయ్య కాలేజీ-విశాఖపట్నం, ఐడియల్ కాలేజీ-కాకినాడ, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల-రాజమండ్రి, SKBR కాలేజీ-అమలాపురం, MVR కాలేజీ-గాజువాక, M.R. P.G. కాలేజీ-విజయనగరం, SGCSR కాలేజీ-రాజాం మరియు NR కాలేజీ-భీమవరం అధ్యయన కేంద్రాలను సంప్రదించవచ్చు. అధిక వివరాల కోసం ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని rcvisakhapatnamignou.ac.in ఈ మెయిలు ద్వారా సంప్రదించవచ్చు. దరఖాస్తు చేసుకొనుటకు ఆఖరు తేదీ 15.07.2018 వరకు పొడిగించడమైనది.

## వర్షం కురుస్తున్నా..
# లెక్కచేయక జీవన పోరాటం
### 33వ రోజుకు చేరుకున్న అప్రెంటిస్ అభ్యర్థుల దీక్ష

విశాఖపట్నం: జీవన పోరాటం చేసున్న నావెల్ డాక్ యార్డ్ మాజీ అప్రెంటిస్ అభ్యర్థులు గత నెల రోజులుగా సాగిస్తున్న నిరాహార దీక్షలు శుక్రవారం భారీ వర్షం కురుస్తున్నా కొనసాగించారు. తమ జీవన పోరాటం ముందు వర్షం అడ్డంకి కాదని సంఘం సభ్యులు తెలియచేస్తున్నారు. ఓ పక్కన జోరున జడివాన.. మరో పక్కన అప్రెంటిస్‌ల ఆకలి కేకలు నడుమ 33వ రోజుకు చేరుకున్న ఎక్స్ అప్రెంటిస్ రిలే నిరాహారదీక్షలు. వర్షం సైతం లెక్కచేయకుండా సైనికుల్లా తమ న్యాయమైన తీర్పులు అమలు కోసం న్యాయ పోరాటం చేస్తున్నా డాక్ యార్డ్ యాజమాన్యం ఏమి పట్టనట్లు వ్యవరిస్తుశీదని . వర్షంలో తమ ఆరోగ్యాన్ని సైతం ఫణంగా పెట్టి ఉద్యమం చేస్తుంటే మీ కంటికి మా సమష్యలు కనిపించటం లేదా అని మండిపడుతున్నారు. రెండు రోజుల క్రితం కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఆమె దీనిపై విచారణ జరిపి తగు నిర్ణయం తీసుకున్నామని హామీ ఇచ్చారని, అయితే ఈ డాక్ యార్డ్ యాజమాన్యంకు మాత్రం తమ ఆకలి కేకలు వినిపించడం లేదు, కనిపించడం లేదు అని సంఘం అధ్యక్షులు కోటేశ్వర ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానం తమకు ప్రాధాన్యం ఇవ్వమని ఇచ్చిన తీర్పును సైతం ప్రక్కన పెట్టి ఇటీవల జరిపిన నియామకాల్లో తమ సీనియారిటీని ఏమాత్రం లెక్కలోకి తీసుకోలేదని, తమకు నచ్చిన వారికి నియామకాలు జరుపుకున్నారన్నారు. తప్పుడు యస్.ఆర్.ఓ లను సృష్టించి చేపట్టిన అక్రమ నియామకాలపై త్వరలోనే సమాధానం చెప్పాలసిన అవసరం ఉందన్నారు.

## స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్‌లో పట్టభద్రులైన విద్యార్థుల కొరకు కార్యశాల

అరిలోవ : విశాఖపట్నంలో ఎనిమిది ప్రభుత్వరంగ ఇంధన సంస్థలచే నెలకొల్పబడిన స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో చదువుతున్న లేక పూర్తి చేసిన సైన్స్, ఇంజినీరింగ్, మేనేజ్ మెంట్ పట్టభద్రుల కొరకు ఇంటర్వ్యూ మరియు కమ్యూనికేషన్ మెళకువలు అనే అంశంపై నిపుణులచే జులై 1వ తేదీ ఆదివారం నాడు కార్యశాల నిర్వహిస్తున్నట్లు సంస్థ ఇంచార్జ్ సి.వి.నరసింహ దాసు ఒక ప్రకటనలో తెలియజేశారు. మే నెలలో చేసిన కార్యక్రమానికి వచ్చిన అపూర్వ స్పందననుసరించి, మరొకసారి దీనిని నిర్వహిస్తున్నామని, సీట్ల పరిమితి దృష్ట్యా, ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా లింక్ ద్వారా గాని, 7330875310 లో ఫోన్ చేసి గాని పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. రిజిస్ట్రేషన్ చార్జ్ కేవలం 200/- కార్యక్రమం నాడు కట్టవలసి వుంటుంది.
ఉచిత తేనీరు, మధ్యాహ్న భోజనం, బుక్లెట్లు, ధృవపత్రం ఇవ్వబడతాయి.

## ఈశ్వరరావుకు గీతం పిహెచ్‌డి అవార్డు



విశాఖపట్నం : అత్యధికంగా పోషక పదార్థాలను కలిగిన 'సోయాబీన్' పంట సాగు పై అధిక సంఖ్యలో రైతులు ఆధారపడుతున్న నేపధ్యంలో రైతులకు ప్రయోజనం కలిగేలా కరువు పరిస్థితులలోను 'సోయాబీన్' సాగు చేసే వంగడాలపై గీతం బయోటెక్నాలజీ విభాగం పరిశోధకులు డి.ఈశ్వరరావు అద్యయనం జరిపారు.సోయాబీన్‌లోని ఆరు వంగడాలలో ఎల్ఎస్‌బి1రకంతో పాలు పియసిఏ 9712 రకం వర్షాభావ పరిస్థితులను కూడా తట్టుకోగలదని గుర్తించారు.తన పరిశోధనల ఆధారంగా జన్యు మార్పిడి విధానంలో హైబ్రిడ్ సోయాబీన్‌ను అన్ని కాలాలలోను పండేవిధంగా అభివృద్ధి చేయవచ్చునని డి.ఈశ్వరరావు తెలిపారు. బయోటెక్నాలజీ రంగంలో జరిపిన ఈ అద్యయనానికి గాను ఈశ్వరరావుకు గీతం పిహెచ్‌డి అవార్డు ప్రకటించారు.

# యువత సృజనశీలురుగా ఎదగాలి
### సవాళ్లకు యువతరం సిద్దం కావా
### ఘనంగా ప్రారంభమైన ఏక్మీ 14 యువజనోత్సవాలు




ఆంధ్రవిశ్వవిద్యాలయం : విద్యార్థులు సృజనాత్మక శక్తితో విభిన్న రంగాలలో రాణించాలని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలోని వై.వి.ఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ యువజనోత్సవాలు ఏక్మీ 2014ను జ్యోతిప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమకు నచ్చిన రంగంలో ప్రతిభ చూపుతూ ముందుకు సాగాలని సూచించారు. విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలను, క్రీడా, సాంస్కృతిక, సాహిత్మ రంగాలకు సమ ప్రాధాన్యం అందిస్తూ ముందుకు నడవాలన్నారు. శారీరకంగా, మానసికంగా ధృడంగా యువతను తయారుచేయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. విద్యార్థులు తమలో అంతర్గతంగా ఉన్న నైపుణ్యాలను ప్రస్పుటం చేయడానికి ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విభిన్న ప్రాంతాలకు చెందిన, కళాశాల విద్యార్థులు సమన్వయంతో పనిచేస్తూ, బృంద, నాయకత్వ నైపుణ్యాలకు పెంచు కోవడానికి ప్రయత్నించాలన్నారు. ఇటువంటి బృహత్ కార్యక్రమాలలో భాగస్వాములు కావడం ద్వారా విద్యార్థులలో ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందన్నారు.సాంస్కృతిక విభాగం డీన్ ఆచార్య పి.బాబి వర్ధన్ మాట్లాడుతూ యాంత్రికంగా మారుతున్న మానవ జీవనంలో సాంస్కృతిక ఉత్సవాలు ద్వారా కొత్త ఉత్సాహాన్ని నింపాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయులు తమ సంసృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటే విధంగా యువత వారసత్వ వారధులుగా నిలవాలన్నారు. సదస్సు కన్వీన్ డాక్టర్ సి.హెచ్ ఇమ్మానియల్ రాజు మాట్లాడుతూ రెండు రోజుల ఉత్సవంలో భాగంగా 50 విభాగాలలో విద్యార్థులకు పోటీలు జరుపుతున్నామన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఏక్మీ ఉత్సవాలకు నగరంనుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. సాయంత్రం నుంచి ఇంజనీరింగ్ కళాశాల వేదికగా సాంస్కృతిక వేడుకలు జరగనున్నాయి. కార్యక్రమం లో రెక్టార్ ఇ.ఏ నారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య కె.రామ్మోహనరావు, కో కన్వీనర్ డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్స్ డీన్ వై.రామకృష్ణ, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పి.హరిప్రకాష్, స్టూడెంట్ కన్వీనర్ గొంప హరి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. శాస్త్రీయ నృత్యంతో ఈ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

## ప్రజలు డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం: ప్రజలు డెంగ్యూ, మలేరియా వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా శుక్రవారం 28వ వార్డు అల్లిపురంలో పర్యటించి డెంగ్యూ వ్యాధి సోకిన గృహాలను సందర్శించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల ఉత్పత్తి అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ బృందాలు ఇంటింటికి పర్యటించి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. డెంగ్యూ సోకిన గృహాల చుట్టూ ప్రక్కల 50 గృహాలలో డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ప్రజలు ఇంటి లోపల, ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని హితవు పలికారు. ప్రత్యేక అధికారులు, మలేరియా బృందాలు విస్కృతంగా పర్యటించి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా వ్యాధుల నివారణకు తోడ్పడాలని పేర్కొన్నారు. చిన్న, చిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దోమల నివారణ సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. 28వ వార్డు అల్లిపురంలో డెంగూ సోకిన గృహస్తులను పరామర్శించి, కారణాలు తెలుసుకొన్నారు. పారిశుధ్యం పట్ల అశ్రద్ధ చేసినందుకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ ఒక నెల జీతాన్ని ఆపివేయాలని ఆదేశించారు. అనంతరం 75 ఫీట్ రోడ్‌లోని రోడ్ మార్జిన్లు, పుట్‌పాత్‌లను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. అదేవిధంగా స్టేడియం ప్రక్కనున్న డ్రెయిన్లను క్లీయర్ చేయాలని ఆదేశించారు. అనంతరం సీహార్స్ కూడలిలోని స్థలాన్ని పార్కుగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. డంపర్‌బిన్ల క్రింద చెత్త లేకుండా చూడాలని కోరారు.
పర్యటనలో ప్రత్యేక అధికారి, యుసిడి పిడి డి.శ్రీనివాసన్, జోనల్ కమిషనర్ చిట్టిబాబు, సి.పి సురేష్ కుమార్, ఏసిపి సత్యనారాయణ, ఇ.ఇ గణేష్‌కుమార్, ఏ.ఇ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### నేటివరకు వడ్డీ లేకుండా
## ఆస్తిపన్ను చెల్లించండి
### జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి

కంచరపాలెం : ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబందించి ఆస్థిపన్ను , నీటి చార్జీలను జీవీఎంసీ ప్రధాన కార్యలయంలో గల సౌకర్యం కేంద్రాలు, జోనల్ కార్యలయంలో గల సౌకర్యం కేంద్రాలు, లేదా మీ సేవ కేంద్రాల్లో జూన్ 30 లోగా చెల్లించి అపరాధరుసుం (వడ్డీ ) నుంచి మినహాయింపు పొందాలని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సకాలంలో పనులను చెల్లించి నగరాభివృద్ధికి తడ్పడాలని ఈసందర్భంగా ఆయన కోరారు.

## ఆప్టిట్యూడ్ స్కిల్స్ పై శిక్షణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏయూ.లో ఇంటర్ డిసిప్లెనరీ స్టూడెంట్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేకంగా ఆప్టిట్యూట్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు శిక్షణకు సంబంధించిన పోస్టర్‌రు ఆంగ్ల విభాగాధిపతి ఆచార్య టి.నారాయణ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సంబంధ అంశాలతో పాటు ప్రత్యేక నైపుణ్యాలు కలిగి ఉండాల్సిన అవసరం ఏర్పడుతోందన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**కోరాపుట్-కొత్తవలస డబ్లింగ్ ప్రాజెక్టు: నిర్మాణపు పని**
ఇ-టెండరు ప్రకటన నెం.: ETCECONIBBS 2018052 తేదీ. 21.06.2018
పని పేరు: కోరాపుట్-కొత్తవలస డబ్లింగ్ ప్రాజెక్టు: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ KK మార్గంలో కొత్తవలస-కోరాపుట్ డబ్లింగ్ నందు కోరాపుట్-సుకూ స్టేషన్స్ మధ్య కొలాబ్ నది పైన మేజరు వంతెన నెం. 543 స్పాన్ 10x45.70M కొరకు పైల్ ఫౌండేషన్ మరియు RCC సబ్‌స్ట్రక్చర్ నిర్వర్తించుట.
పని విలువ సుమారు: ₹ 2127.13 లక్షలు, బయానా: ₹ 12,13,570/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 10,000/-, పని పూర్తి చేయు కాలం: 11 (పదకొండు) నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 31.07.2018న 1200 గంటలు.
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి పైదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి పదిహేను రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (Con), భువనేశ్వర్
PR-46/CB/18-19



**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**ఇంజనీరింగ్ పనులు**
1. ప్రకటన నెం. eT-West-WAT-12-2018, తేదీ. 18.06.2018
పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు, డివిజనల్ ఇంజనీరు (వెస్ట్) వారి పరిధిలో మల్లిగురా-కిరండుల్ మధ్యన మంజూరు చేయబడిన త్రూ కంకర రిన్యువల్ అగెనెస్ట్‌గా 20.61 కి.మీ పొడవునకు (ప్యాచెస్‌లో) ట్రాక్ డీప్ స్క్రీనింగ్ మరియు టోకపాల్-సిలక్జోరీ స్టేషన్స్ మధ్య కొత్త డబ్లింగ్ లైను పి.వే యొక్క నిర్వహణ కార్యక్రమాలు.
పని విలువ సుమారు: ₹1,17,02,685.53, బయానా: ₹ 2,08,520/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.
2. ప్రకటన నెం. eT-West-WAT-13-2018, తేదీ.20.06.2018
పని పేరు: వాల్తేరు డివిజన్ KK-II లైను సెక్షన్ నందలి మిస్సింగ్ సర్టిఫైడ్ భూమి ప్లానులు ROR కలెక్షన్‌తోసహా తాజా పరచుట (అప్ డేటింగ్) మరియు తయారు చేయుట.
పని విలువ సుమారు: ₹ 9,34,960/-, బయానా: ₹ 18,700/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.
3. ప్రకటన నెం. eT-West-WAT-14-2018, తేదీ. 18.06.2018
పని పేరు: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/జగదల్‌పూర్ వారి పరిధీలో జగదల్‌పూర్ మరియు జైపూర్ వద్ద సీనియర్ సెక్షన్ ఇంజనీరు (పి.వే) యొక్క గోదాము ఏర్పాటు.
పని విలువ సుమారు: ₹92,77,299.42, బయానా: ₹ 1,85,550/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు.
టెండరు ముగింపు తేదీ & సమయం: (అన్ని టెండర్లుకు) 31.07.2018న 1330 గంటలు
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి పైదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-189/J/18-19


## నవ్యాంధ్ర పెట్టుబడులకు అనుకూలం : చంద్రబాబు
వార్త 7లో...




# రహదారి అధునీకరణ శంకుస్థాపనలో రసాభాసా
### ఎమ్మెల్యే పై దౌర్జన్యానికి దిగిన స్థానికుడు.....
### రహదారి అధునీకరణ పనుల్లో ఎవరికి నష్టం కలగకుండా చుస్తామని హమీ.....



కంచరపాలెం : జీవీఎంసీ 39 వ వార్డు పరిధి మాధవధార ప్రాంతంలో కోటి 45 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన డ్రైన్, రహదారి అధునీకరణ పనులకి సంబందించి శుక్రవారం శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు ను శంకుస్థాపన నిలిపివేయాలని స్థానికుడు ఒక్కరు అడ్డుకున్నారు. దింతో అక్కడ ఒక్కసారిగా ఉధృత వాతావరణం నెలకుంది. ఎమ్మెల్యే అతడికి నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. అప్పటికే అక్కడవున్న టీడీపి సీనియర్ నేత వార్డు మాజీ కార్పొరెటర్ సనపల సీతారామాంజనేయులు అతడికి సముదాయించారు. దింతో అతడు శాంతించడంతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.
రహదారి అధునీకరణ పనుల్లో ఎవరికి నష్టం కలగకుండా చూస్తాం .... హామీ ఇచ్చిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ...
అయితే స్పందించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎటువంటి ఆటంకాలు లేకుండ రాకపోకలు సాగించే విదంగా ఉండేందుకే మాధవధార ప్రాంతంలో సౌకర్యం వంతంగా రహదారి అధునీకరణ పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు . అయితే రహదారి అధునీకరణ పనుల్లో ఎవరికి నష్టం కలగకుండా చుస్తామని అవసరమైతే రహదారి వెడల్పు తగ్గించే విదంగా చూస్తా మన్నారు. ఇవిషయమై నేరుగా జీవీఎంసీ కమిషనర్ ను కలసి చర్చిస్తానని హమీ ఇచ్చారు.

# అభివృద్ధి ఒక వర్గానికే పరిమితమౌతోంది




(1వ పేజీ తరువాయి )

మధురవాడ ఐటి హబ్ సర్వే నంబర్ 336 కొండపై ప్రభుత్వం వివిధ ఐటీ సంస్థలకు కేటాయించిన స్థలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ విశాఖపట్నంలో అభివృద్ధి జరుగుతోంది. కానీ, అది ఒక వర్గానికి మాత్రమే పరిమితమౌతోందని ఆయన ఎద్దేవా చేశారు. ఐటి హిల్‌లోని ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఇన్నోవేషన్ సొల్యూషన్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములను ఆయన పరిశీలించారు. అమెరికాలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ సంస్థ ప్రధాన కార్యాలయం 5 ఎకరాల్లో ఉంటే విశాఖలో ఆ కంపెనీ బ్రాంచి ఆఫీస్‌నకు 25 ఎకరాలను సీఎం చంద్రబాబు నాయుడు కేటాయించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇన్నోవా సొల్యూషన్‌కి 15 ఎకరాలిచ్చారన్నారు. ఐటి సెక్టార్లలో లక్ష ఉద్యోగాలు కల్పిస్తుందని ప్రభుత్వ పెద్దలు చెప్పారు. కానీ, రెండు, మూడు వేల ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి కూడా నేడు లేదని అన్నారు. 1969-72 తర్వాత తెలంగాణ ప్రజలు ఆంధ్ర ప్రజలతో సర్దుకుపోదమనుకున్నారు. కానీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రులుగా ఉన్న నేతలు నిధులు, నియామకాలు, నీటి పంపకాల్లో అన్యాయం చేయడం, నేతల సొంత నియోజకవర్గాలకు, జిల్లాలకు నిధులు, ప్రాజెక్టులు తరలించడంతో తెలంగాణ ఉద్యమం ఆవిర్భవించిందనే విషయాన్ని పాలకులు మరచిపోకూడదని ఆయన అన్నారు. పాలకులు స్వార్థం, ప్రాంతీయ అభిమానం, పక్షపాతంతో పాలన చేస్తే ఇలాంటి ఉద్యమాలే ఆవిర్భవిస్తాయని ఆయన హెచ్చరించారు. విదేశీ సంస్థలకు వందలకు కేటాయించిన కోట్లాది రూపాయల విలువైన స్థలాలను కేవలం లక్షల రూపాయలకు కట్టబెట్టిన ప్రభుత్వం స్థానిక పారిశ్రామికవేత్తలు కంపెనీలు పెట్టి ఉద్యోగాల కల్పనకు సిద్ధంగా ఉన్నామని భూము అడిగితే వారికి మాత్రం కోట్ల రూపాయలు భూములు విలువ చెప్పడం వెను క ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. స్థానిక పారిశ్రామికవేత్తలను సహకరించకపోతే స్థానిక అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన రెండు అంశాలు ప్రత్యేక హోదా, రైల్వే జోన్ తీసుకువస్తామని ప్రగల్భాలు పలికిన ఏపీ ప్రభుత్వ పెద్దలు ఢిల్లీ నేతల అడుగులకు మడుగులొత్తుతూ హోదా, ప్రత్యేక జోన్ సాధనలో విఫలమయ్యారన్నారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.

**ప్రాంతీయ బేధం వస్తుంది**

ఇక్కడ నెలకొల్పుతున్న సంస్థల్లో స్థానికులకు అవకాశాలు కల్పించకుండా స్థానికేతరులకు ఉద్యోగాలు ఇవ్వడంతోనే ప్రాంతీయ బేధం వస్తోందన్నారు. ఇతర దేశాల్లో తక్కువ స్థలంలోనే కార్యకలాపాలు సాగిస్తున్న సంస్థలకు ఇక్కడ పెద్దమొత్తంలో స్థలాలు కేటాయించాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు.



**విమ్స్‌ను సందర్శించిన పవన్**

ఉత్తరాంధ్రకు ఏకైక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి విమ్స్‌ను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. విమ్స్ నమూనా, అక్కడ అందిస్తున్న సేవల గురించి విమ్స్ డైరెక్టర్ డాక్టర్ సత్యవరప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. జనరల్ వార్డు, ఎమర్జెన్సీ వార్డు, ఐసీయూ సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. గుండె జబ్బుల చికిత్సలు, గ్యాస్ట్రో ఎంటరాలజీ చికిత్సలు, నియోనెటాలజీ అండ్ పీడియాట్రిక్, కిడ్నీ బాధితుల సేవలు, స్పోర్ట్స్ ఇంజురీ(ఎముకల శస్త్రచికిత్సలు, కీళ్ల మార్పిడి) చికిత్సలు ఇలా ఐదు రకాల సేవలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడంపై ఆరా తీశారు.

**ఏంటీ కాలుష్యం? పట్టించుకోరా?**

రైల్వే జోన్ తీసుకొస్తామన్నారు అదీ లేదు. కనీసం పోర్ట్ కాలుష్యాన్ని సైతం ఆపలేరా? పోర్ట్ ట్రస్ట్‌తో మాట్లాడి కాలుష్య నియంత్రణకు చర్యలు కూడా తీసుకోలేకపోవడం దారుణం? వీరి నిర్లక్ష్యం వల్ల కేప్‌టౌన్‌ను తలపించే విశాఖలో కాలుష్యం బారిన పడి 4 నుంచి 5 లక్షల మంది దీర్ఘకాలిక అనారోగ్యాలతో బాధపడుతున్నారు. అక్కడ నిన్న గంటన్నరపాటు పర్యటిస్తేనే నాకు తలపట్టేసింది. స్థానికులకు న్యాయం జరగకపోతే వేర్పాటు వాద ఉద్యమానికి బీజం పడుతుంది. అలాంటి పరిస్థితులు వస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదు' అని పవన్ వ్యాఖ్యానించారు.

**పదవుల కోసం పాకులాడను**

టి.డి.పి., బి.జే.పి పాలనలో డబ్బున్న నేతలే మరింత డబ్బున్న వారవుతున్నారని పేదవాడు మరింత దీన పరిస్థితికి దిగజారు చున్నారని, ఉత్తరాంధ్ర జిల్లాలంటే చంద్రబాబు ఎందుకో చులకనగా చూస్తున్నారని పవన్ విమర్శించారు. ఉద్దానం సమస్య పరిష్కారం కావాలంటే దానికి నేనే రావాలా, రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా అని అన్నారు. 2014 ఎన్నికలలో తాను బి.జే.పి. టి.డి.పి.ల తరుపున ప్రచారం చేసిన మాట వాస్తవమేనని కానీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి అభివృద్ధి చేయడం మానేసి దొరికింది దోచుకుంటున్నారని ఆయన అన్నారు.

నేను పదవులు కోసం పాకులాడడం లేదని పాకులాడుతే నాలుగేళ్ళ క్రితమే పోటిచేసి గెలిచి మంత్రి ని అయ్యేవాడినని ,నాకు పదవులపై వ్యామోహం లేదని నాతో పాటూ తిరుగుతున్న ఏ ఒక్కరికీ రాజకీయ కాంక్ష లేదని అన్నారు.



**సరదాగా బైక్‌పై పవన్**

రుషికొండపై పవన్ కళ్యాణ్ సరదాగా బైక్‌పై చక్కర్లు కొట్టారు. పవన్ అక్కడికి రావడంతో ఆయన వెంట భారీగా అభిమానులు, జనసేన కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారితో పవన్ సరదాగా గడిపారు.



## జనసేనలోకి చేరిన ప్రముఖులు








## నవ్యాంధ్ర పెట్టుబడులకు అనుకూలం : చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏర్పాటుకు కీలక అడుగు పడింది. సెమీ కండక్టర్ల తయారీలో పేరుగాంచిన ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఇన్‌వెకాస్ సంస్థను గుంటూరులోని విద్యానగర్‌లో సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్టుబడులకు నవ్యాంధ్ర అనుకూలమని అన్నారు. టెక్నాలజీ రోజురోజుకు విస్తరిస్తోంద న్నారు.

ఎండలు ఎప్పుడు వస్తాయో, వర్షాలు, పిడుగులు ఎప్పుడు పడతాయో.. ఏయే ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందో తదితర సమాచారాన్ని తెలుసుకొనే వెసులుబాటు టెక్నాలజీతో అందుబాటులోకి వచ్చేసిందన్నారు.

## జనసేనలో చేరిన రాధమ్మ




అమలాపురం : ప్రముఖ సామాజికవేత్త, తెలుగుదేశం పార్టీ మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి బి.ఎస్.రాధమ్మ తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనవంతు బాధ్యతగా పార్టీకి, సమాజానికి సేవలను కొనసాగిస్తానన్నారు. ప్రజలకు అందు బాటులో ఉంటూ సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. జనసేన పార్టీలో రాధమ్మ చేరిక పట్ల జనసేన నాయకులు యేడిద శ్రీను, సూదా చిన్న, ఆర్‌డిఎస్ ప్రసాద్, నల్లా వెంకటేశ్వరరావు, ఆకుల సర్వేష్, యర్రా నాగబాబు, బండారు కిరణ్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు. ఈమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన కార్యక్రమాలతో పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.







# తెలుగుదేశం చేసేవి దొంగ దీక్షలు

## భాజపా హామీలు అమలు చేస్తుంది



విశాఖపట్నం: కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేరుస్తామని చెప్పిన తర్వాత కూడా తెలుగుదేశం పార్టీ నేతలు దీక్షలు చేస్తున్నారంటే. . అవి తిన్నాక అరక్క చేసే దీక్షలున్నాయి భారతీయ జనతా పార్టీ మండి పడింది. శుక్రవారం నగరంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎం ఎల్ సి పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాత కూడా తెలుగుదేశం పార్టీ రాజ్యసభా సభ్యుడు సి ఎం రమేష్ లాంటి వాళ్ళు దీక్షల పేరిట టెంట్లు వేసి హంగామా చేయడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి స్వయంగా ప్రకటించిన సమయంలో విషయం తెలుసుకున్న తెలుగుదేశం ఎంపీ రాత్రికి రాత్రి టెంటు వేసి, కేవలం లిక్విడ్ లు తీసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. భారతీయ జనతా పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని, అయితే ప్రభుత్వ శాఖల అధికారులతో చర్చించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు. అతి త్వరలోనే విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ వస్తుందని, కడప ప్రాంతంలో స్టీల్ ఫ్యాక్టరీ వస్తుందని తెలిపారు. ఈ దీక్షలపై తెలుగుదేశం ఎంపీలకే సదభిప్రాయం లేదని, గురువారం ఢిల్లీలో జరిగిన అంతర్గత సమావేశం ఎంపీలు మురళీమోహన్, అవంతి శ్రీనివాస్‌ల తోటి ఎంపీలతో ఈ దీక్షలపై వెటకారం చెయ్యడం దేశమంతా చూసిందన్నారు. ఒళ్ళు తగ్గాలంటే ఒక వారం పాటు రాజమండ్రిలో కూర్చుంటా అని మురళీమోహన్ వ్యాఖ్యానించడం, ఇతర సభ్యులు నవ్వడంతో పాటు జోను లేదు, గీను లేదు అని అన్నట్టుగా వీడియోలు సైతం సోషల్ మీడియాలో హల్చల్ చెయ్యడం అంతా చూశారన్నారు. వాళ్ళ ఎం పి కడప స్టీల్ ప్లాంట్ కోసం దీక్షకు కూర్చున్న సమయంలో వీళ్ళు ఇంత వెటకారం గా మాట్లాడుకుంటున్నారు అంటే ఈ పార్టీకి రాష్ట్ర ప్రయోజనాలపై ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షులు ఎం. నాగేంద్ర ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### అధినేత పవన్ సమక్షంలో

# జనసేనలో చేరిన చింతలపూడి

## రాష్ట్రాభివృద్ధి జనసేనతోనే సాధ్యం




పెదగంట్యాడః ప్రజాపక్షన నిలబడి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజా పాలన సాగించడమే లక్ష్యంగా జనసేన పార్టీ పని చేస్తోందని, అందుకోసమే జనసేన పార్టీలో చేరినట్లు గాజువాక తొలి శాసన సభ్యుడు చింతలపూడి వెంకట్రామయ్య తెలిపారు. పవన్ కల్యాణ్‌ను కలిసి జనసేన పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. శుక్రవారం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి పవన్ కల్యాణ్ ఆశీస్సులు పుచ్చుకున్నారు. ఆయన తన నివాసం నుండి చింతలపూడి అభిమానులు, సంఘాలతో కలిసి సుమారు 5000 మందితో ర్యాలీగా బయలుదేరి వెళ్లి జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా తాను ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడుతూ తన రాజకీయ జీవితం ప్రముఖ నటుడు చిరంజీవి పెట్టిన భిక్షేనని అన్నారు. తనను పంపిన గాజువాక ప్రజలకు ఎంతగానో రుణపడి ఉంటానని, వారి సహకారంతోనే గాజువాక తదితర ప్రాంతాలను అభివృద్ధి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి వెంకట్రామయ్య అభిమానులు, అభిమాన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

### భూసదస్సులపై...

# రైతుల ఆశలు





భూ సదస్సులో పాల్గొన్న దరఖాస్తుదారులు - అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ రామకృష్ణ, ఆర్ఐ ఇందిరా ప్రియదర్శిని

డెంకాడ (విజయనగరం): ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా రెవిన్యూ యంత్రాంగం ఈ నెల 18వ తేదీ నుండి గ్రామాల్లో భూసదస్సులు నిర్వహిస్తోంది. ఇందులో ఏది ఇనాం భూమి?, ఏది ప్రభుత్వ భూమి?, ఏది అన్‌సైడ్ భూమి? తదితర విషయాలపై కీలక నిర్ణయం తీసుకుంటుంది. ఉన్న భూముల్లో హక్కుదారులు ఎవరు? ఏది ప్రభుత్వ భూమి? ఏది 22ఎలో అనవసరంగా చేర్చినదో తేల్చేందుకు గ్రామాల్లో ఈ సదస్సులు ఉపయోగ పడతాయని పలువురు భావిస్తున్నారు. భూమి హక్కుదారులుగా ఉన్న చాలామంది తమ భూములు మారకానికి ఇవ్వకపోవటంపై ఫిర్యాదులు చేస్తున్నారు. అలాగే తమకు అన్ని హక్కులు రెవిన్యూ శాఖ ఇచ్చినప్పటికీ, వారే మరలా ఆ భూములు 22ఎలో ఉన్నాయని చెబుతున్నారని ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ విషయమై వెంటనే సంబంధిత సర్వేయర్‌ల ద్వారా సర్వే చేయించి రెవిన్యూ రికార్డుల్లో అవసరమైతే మార్పులు చేసి ఆయా లబ్ధిదారులకు అందిస్తామని రెవిన్యూ యంత్రాంగం ప్రకటించింది. ఈ ప్రక్రియ జూలై 5వ తేదీ నాటికి పూర్తి చేయాలని గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆ మేరకు శుక్రవారం డెంకాడ మండలంలోని మోద వలస గ్రామంలో భూ సదస్సును ఎంఆర్ఓ రామకృష్ణ, ఆర్ఐ ఇందిరాప్రియద్శిని, సంబంధిత అధికారులు నిర్వహించారు. ఈ సదస్సులో చాలామంది తమ భూములపై జిల్లా యంత్రాంగం తప్పుడు నిర్ణయాలు తీసుకుందని ఫిర్యాదులు చేశారు. కాగా బేటె రుక్మిణీ, బేటే చంద్రశేఖర్‌లు తమ భూములు రెవిన్యూ ఇచ్చిన రికార్డుల ద్వారా కొనుగోలు చేశామని అయినా దానిని ప్రభుత్వ భూమిగా యంత్రాంగం తెలపటం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు తమ భూమికి సంబంధించిన హక్కు పత్రాలను గతంలో జిల్లా రెవిన్యూ ఉన్నతాధికారులు ఇచ్చిన ధృవపత్రాలను జత చేస్తూ తాహసిల్దారుకు దరఖాస్తు చేసుకున్నారు. తమ దరఖాస్తును 11, 12 నెంబర్లుగా నమోదు చేసి రశీదు ఇచ్చారు. ఇలా చాలామంది రైతులు, భూమి హక్కుదారులు, పట్టాదారు పాసుపుస్తకాలతో వారి దరఖాస్తులను ఎం.ఆర్.ఓకు అందించారు. ఇప్పటికైనా వారి భూములకు మోక్షం లభిస్తుందని ఆశిస్తున్నారు. ఈవిషయమై తహసిల్దారును విజయభాను ప్రతినిధి ప్రశ్నించగా ఈ దరఖాస్తులను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే దరఖాస్తుదారునికి ఆ భూముల విషయమై వెంటనే తెలియజేస్తామన్నారు. ఇప్పటికైనా ఆయా హక్కు దారులకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు.

### కొండ చరియలు విరిగిపడి

# అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్!

## భారీ వర్షం.. వెనక్కువచ్చిన అమర్‌నాథ్ యాత్రికులు



జమ్మూ- శ్రీనగర్ః ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు రెండో రోజు కూడా అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల కారణంగా శుక్రవారం యాత్రను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. దీంతో భక్తులు బల్తాల్, పహెల్‌గావ్ క్యాంపులకే పరిమితమయ్యారు. భారీ వర్షాల నేపథ్యంలో టెంట్ల నుంచి భక్తులు బయటికి రావొద్దని భక్తులకు అధికారులు సూచించారు. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే మార్గంలో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో పహెల్గావ్ మార్గంలో రద్దీ ఎక్కువకావడంతో యాత్రకు వెళ్లిన మూడో బృందాన్ని వెనక్కు పిలిచారు. జమ్మూ నుంచి మూడో విడతగా 2,876 మందితో కూడిన యాత్రికుల బృందం కట్టుదిట్టమైన భద్రత మధ్య జమ్మూ నుంచి 90 వాహనాల్లో బయలుదేరారు. వీరిని పహెల్గావ్ సమీపంలోని చందన్వారీ నుంచి వెనక్కు మళ్లించారు. బనీహల్- ఉధమ్‌పూర్ సెక్టార్‌లోని జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై నాలుగు చోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. భారీ భద్రత మధ్య జమ్ము నుంచి రెండు బేస్ క్యాంపులకు వీరు చేరుకున్నారు. రహదారి అనుమతి లభించాక భగవతినగర్ బేస్ క్యాంపు నుంచి 3,434మంది భక్తులతో కూడిన రెండో బృందం వెళ్లింది. సీఆర్పీఎఫ్, పారా మిలటరీ, ఆర్మీ, జమ్మూ కశ్మీర్ పోలీస్ విభాగానికి చెందిన 40 వేల మంది సైనికులతో భద్రతను ఏర్పాటు చేశారు. అనుమానిత వస్తువులు పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా డాగ్ స్క్వాడ్ అందుబాటులో ఉంచినట్టు అధికారులు వెల్లడించారు.

# టీ20ల్లో... టీమిండియానే టాప్

## అత్యధిక టీ20లు గెలిచింది మన జట్టే



దిల్లీ: పొట్టి క్రికెట్‌లో భారత్ హవా కొనసాగుతోంది. తొలి టీ20 ప్రపంచకప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది. 2014లో రన్నరప్‌గా నిలిచింది.

స్వదేశంలో పాటు విదేశాల్లోనూ టీ20 ఫార్మాట్‌లో భారత్ తన సత్తా చాటుతోంది. తాజాగా డబ్లిన్‌లో ఐర్లాండ్‌తో జరిగిన తొలి టీ20 భారత్‌కు వందో మ్యాచ్.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

### సెమీస్‌లో

# సింధు, శ్రీకాంత్



కౌలాలంపూర్: మలేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత అగ్రశ్రేణి షట్లరు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ దూసుకుపోతున్నారు. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో కరోలినా మారిన్(స్పెయిన్)తో జరిగిన పోరులో సింధు 22-20, 21-19తో విజయం సాధించింది. తొలి గేమ్ నుంచే దూకుడుగా ఆడుతూ వచ్చిన సింధు విరామానికి 11-10తో ఆధిక్యంలో నిలిచింది. అయితే ఆ తర్వాత పుంజుకున్న మారిన్ వరుసగా స్కోరు సమం చేస్తూ వచ్చింది. కాగా ఈ క్రమంలో జోరు పెంచిన సింధు 22-20తో తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత రెండో గేమ్‌లోనూ సింధు మొదటి నుంచే ఆధిక్యం సాధిస్తూ వచ్చింది. ఆ క్రమంలోనే విరామానికి 11-6తో మరోసారి ఆధిక్యంలో నిలిచింది. తర్వాతి నుంచి దూకుడు పెంచిన మారిన్ అద్భుతంగా చెలరేగి స్కోరు సమం ప్రయత్నం చేసింది. కానీ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండానే సింధు 21-19తో రెండో గేమ్‌ను కైవసం చేసుకొని సెమీస్‌లోకి అడుగుపెట్టింది. మరోవైపు అంతకుముందు జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో భారత షట్లరు కిదాంబి శ్రీకాంత్ విజయం సాధించాడు. లెవెర్డ్జ్(ఫ్రాన్స్)తో జరిగిన పోరులో 21-18, 21-14తో గెలిచి శ్రీకాంత్ సెమీస్‌కు చేరుకున్నాడు.

### టీడీపీ ఎంపీలకు చంద్రబాబు

# నోటీసులివ్వాలి

## వైకాపా అధికార ప్రతినిధి అంబటి రాంబాబు




హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై టీడీపీ చిత్తశుద్ధి ఏంటన్నది సీఎం రమేష్ దీక్షలో, ఢిల్లీలో టీడీపీ ఎంపీల వ్యాఖ్యలతో మరోసారి తేటతెల్లమైందని వైసిపి అధికార ప్రతినిధి అంబటి రాంబాబు విమర్శించారు. హైదరాబాద్ లో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తమాషాలా.. జాగ్రత్తగా ఉండండి: టీడీపీ ఎంపీలకు బాబు క్లాస్

ఢిల్లీలో టిడిపి ఎంపీల వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకుని చంద్రబాబు వారికి నోటీసులివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీ సాక్షిగా టీడీపీ ఎంపీల నాటకాలు బయట పడ్డాయని, ఆ నేతల మాటలను అందరూ వీడియోల్లో చూశారని అన్నారు. ఆ వీడియోలు బయటకు రావడంతో మీడియాలో రాకుండా టీడీపీ నేతలు జాగ్రత్తపడ్డది నిజం కాదా అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. టీడీపీ ఎంపీలకు విభజన హామీలు నెరవేర్చాలనే చిత్తశుద్ధి ఏమాత్రం లేదన్నారు. టీడీపీ ఎంపీ సీఎం రమేష్‌ది ఉక్కుదీక్ష కాదు.. తుక్కు దీక్ష అని ఆ పార్టీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డే స్వయంగా చెప్పారని అంబటి రాంబాబు గుర్తు చేశారు. ప్రజలను నట్టేట ముంచే పనులను టీడీపీ ఎంపీలు ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అసలు చంద్రబాబుకు ధర్మపోరాట దీక్ష చేసే అర్హత లేదన్నారు.

ఎపికి ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్‌సీపీకి చెందిన ఐదుగురు ఎంపీలు చిత్తశుద్ధితో రాజీనామాలు చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీలు పోరాటం చేస్తుంటే టీడీపీ నేతలు అవహేళన చేశారు. టీడీపీ నేతలు రాజీనామాలు చేయరు కానీ, విచిత్రంగా దీక్షలు చేస్తారు. లాలుచీ రాజకీయాలు చేసే చంద్రబాబు దీక్షలతో ఒరిగేదేమీ ఉండదు. బీజేపీతో పోరాడుతున్నట్లుగా చంద్రబాబు నాటకాలాడుతున్నారు. చంద్రబాబు పోరాటాలన్నీ నాటకాలను ఏపీ ప్రజలు నమ్మొద్దని తన మనవి అన్నారు.

వైఎస్సార్‌సీపీని విమర్శించడానికే ఏరువాక కార్యక్రమాన్ని టీడీపీ వాడుకుందని అంబటి విమర్శించారు. చంద్రబాబు పాలనలో వ్యవసాయం వృద్ధి మైనస్‌లో ఉందని, వ్యవసాయంపై ఏపీ సీఎంకు ఏమాత్రం ప్రేమ లేదని మరోసారి రుజువైందన్నారు. కమీషన్ వచ్చే రంగాలపైనే చంద్రబాబు దృష్టిసారించారని ఆరోపించారు. వ్యవసాయంలో అభివృద్ధి సాధించామని సీఎం చంద్రబాబు తప్పుడు లెక్కలు చూపారని అంబటి ధ్వజమెత్తారు. అవసరానికి ఏ పార్టీతోనైనా కలిసిపోయే విశాల దృక్పథం ఉన్న నేత చంద్రబాబు అని అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com